## విలేకరులు కావలెను

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 314 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | సోమవారం 6 ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




# కేరళ ఎన్నికలపై యుద్ధం ప్రభావం

కేరళ ఎన్నికలపై వార్ ఎఫెక్ట్.. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్, బీజేపీల్లో ఎవరికి బెనిఫిట్

ఈ ఎన్నికల్లో ఇది ఏ పార్టీకి లాభం చేకూరుస్తుంది?

గల్ఫ్ దేశాల నుంచి దాదాపు 50 వేల మంది!



2




## ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుంది

- బంగాల్ లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం
- బీజేపీ మహావిజయంతో ప్రజల్లో భరోసా పెరుగుతుంది
- ఎన్నికల తర్వాత టీఎంసీ పాపాల లెక్కతేల్చి శిక్షిస్తాం: ప్రధాని మోదీ

వివరాలు 2లో..

## నీటిసంరక్షణ, జలవనరుల పరిరక్షణపై వందరోజుల కార్యాచరణ

- సాగునీటి సంఘాల సభ్యులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం
- నీటిసంరక్షణ, జలవనరుల పరిరక్షణకు 100 రోజుల కార్యాచరణ ప్రకటించిన చంద్రబాబు
- సాగునీటి సంఘాలు కేంద్రీకృతంగా కార్యాచరణ అమలు చేసేలా ప్రణాళికలు
- ఏప్రిల్ 21 నుంచి జూలై 9వ తేదీ వరకు పనులను చేపట్టాలి
- జూలై 10 నుంచి 14 జూలై పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలి



**అమరావతి**

రాష్ట్రంలో నీటి భద్రత సాధిస్తే ఇతర రంగాల్లో అభివృద్ధి సుసాధ్యం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కరవు రహిత ఆంధ్రప్రదేశ్ చేయటమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని వేసవి కంటే ముందు 6 మీటర్లు, వర్షపు సీజన్ పూర్తి అయ్యే నాటికి 3 మీటర్ల లోతులో భూగర్భజలాలు అందుబాటులో ఉండాలని ఆయన నిర్దేశించారు. రేపటి నుంచి వంద రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే నీటి సంరక్షణ-జలవనరుల పరిరక్షణ కార్యాచరణను సీఎం ప్రకటించారు. నేటి నుంచి (ఈ నెల 6వ తేదీ) రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంపై సాగునీటి సంఘాలు, మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరిగేషన్, వ్యవసాయం, పంచాయితీరాజ్, అటవీ, పశు సంవర్ధక శాఖలు సంయుక్తంగా ఈ జల సంరక్షణ కార్యక్రమాల్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. సాగునీటి సంఘాలు కేంద్రీకృతంగా యాక్షన్ ప్లాన్ అమలు చేసేలా వివరాలు 2లో..



## బాబూ జగజ్జీవన్ రామ్.. ఆహార సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించిన మహా వ్యక్తి

ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వం నడుస్తోంది

మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు వెల్లడి

**అమరావతి**

ఆహార సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించిన మహోన్నత వ్యక్తి బాబూ జగజ్జీవన్ రామ్ అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని క్యాంపు కార్యాలయంలో ఆదివారం సీఎం చంద్రబాబు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, నేతలు, కంచర్ల శ్రీకాంత్, వివరాలు 2లో..



## రళలో ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు సమయం ఆసన్నమైంది

- కేరళ యువతకు సరైన ఉద్యోగాలు లేవు
- ఫలితంగా గల్ఫ్ దేశాలకు వలస వెళు _న్నారు
- ఇకపై అలాంటి అవసరం రాకుండా కేరళను అభివృద్ధి చేస్తాం
- కున్నతునాడు నియోజకవర్గంలో అమిత్ షా వ్యాఖ్యలు

వివరాలు 2లో..

## 'ప్రతీకారం తీర్చుకోవడానికి ఓటు వేయండి'



- ప్రజలకు మమతా బెనర్జీ పిలుపు
- ఎస్ఐఆర్‌లో పేర్లు తొలగించడంపై మమతా ఆగ్రహం
- ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలకు పిలుపు

వివరాలు 2లో..

## ప్రైవేటుకు 'నై', సర్కారుకు 'సై'

- ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న బాలికల సంఖ్య
- 'ప్రైవేటు' కంటే సర్కారు విద్యా సంస్థల్లోనే ఎక్కువ మంది విద్యార్థినులు
- కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పాఠశాలలో 3 వేల మందికి పైగా అమ్మాయిలు
- ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రభుత్వ చదువులకే ప్రాధాన్యం



**అమరావతి**

ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలు ఎక్కువగా ఉన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలను పరిశీలించినా, విద్యార్థినుల సంఖ్య అధికంగానే కనిపిస్తోంది. ఓ వైపు విద్య పై సమాజంలో అవగాహన పెరుగుతోంది. మరోవైపు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల వల్ల బాలికా విద్యకు ఇచ్చే ప్రాధాన్యత రోజురోజుకూ పెరుగుతోంది. మన విద్యా వ్యవస్థలో మరో ఆసక్తికరమైన అంశం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో బాలురు కంటే బాలికల సంఖ్య గణనీయంగా ఉంది. ఫలితంగా ప్రైవేటు విద్యా సంస్థల్లో బాలికల కంటే వివరాలు 2లో..

## ఫుడ్ అండ్ సేఫ్టీ బృందాల విస్తృత తనిఖీలు



- పాలలో యూరియా, డిటర్జెంట్ కలుపుతున్నట్లు గుర్తింపు!
- రాష్ట్రవ్యాప్తంగా 15 రోజుల పాటు ముమ్మర తనిఖీలు
- పాలలో యూరియా, డిటర్జెంట్లు, రసాయనాల గుర్తింపు

**అమరావతి**

రాజమహేంద్రవరం కల్తీ పాల మృతుల ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. కల్తీ పాలు తాగి ఏకంగా 17 మంది అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. మరో ఇద్దరు పసిపిల్లలు ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో విలవిల్లాడుతున్నారు. ఈ విషాదం తర్వాత ప్రభుత్వ యంత్రాంగం ఒక్కసారిగా కదిలింది. అప్రమత్తమైన 'ఆహార భద్రత-ప్రమాణాల శాఖ' కల్తీ రాయుళ్లపై కొరడా ఝుళిపించింది. గత 15 రోజులుగా అన్ని జిల్లాల్లో ముమ్మర తనిఖీలు చేపట్టింది. ఈ దాడుల్లో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. మనం తాగుతున్న పాలలో నీళ్లకు బదులు ఏకంగా ప్రాణాంతక రసాయనాలు వివరాలు 2లో..

## కాంగ్రెస్‌కు 'బబ్బర్ షేర్' ప్రచారం

- మా ప్రత్యర్థులకు నిద్రపట్టడం లేదు: రాహుల్ గాంధీ
- అస్సాంను ఏకం చేయటానికి సంగీతకారుడు జుబీన్ గార్గ్ తన జీవితమంతా కృషి చేశారు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ వ్యాఖ్య

వివరాలు 2లో..



# ప్రైవేటుకు 'నై', సర్కారుకు 'సై'

-మొదటిపేజీ తరువాయి

బాలురు సంఖ్య అధికంగా ఉంటుంది. ఇది మన సమాజంలో నెలకొని ఉన్న ఆర్థిక పరిస్థిత పరిస్థితులు, ఆలోచనలకు నిదర్శనంగా పిలుస్తున్నాయి. ప్రాథమిక స్థాయిలో బాలబాలికల మధ్య, వ్యత్యాసం తక్కువగానే ఉన్నప్పటికీ ఉన్నత పాఠశాల స్థాయికి వెళ్లేసరికి ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలు సంఖ్య, ప్రైవేటు బడుల్లో బాలుర సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ ఎయిడెడ్"లో కలిపి ఈ సంవత్సరం బాలికలు 17.34 లక్షల మంది నేరగా, కేవలం 15.47 లక్షల మంది బాలుకు మాత్రమే చేరారు, దీనికి విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల్లో బాబుర్ల సంఖ్య 19.81 లక్షల మంది ఉండగా, 15.50 లక్షల మంది బాలికలు చదువుతున్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో ఆసక్తికరమైన వాస్తవాలు వెలుగులోకి పచ్చాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని బాలికల ఉన్నత పాఠశాలల్లో అత్యధికంగా విద్యార్థినులు చదువుతున్నారు. ఒక్క ఎమ్మిగనూరులోని మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాలలో 8,322 మంది విద్యార్థులు ఉన్నారు. డోన్ బాలికల ఉన్నత పాఠశాలల్లో 1,197 ఉండగా, ఆదోని బాలికల ఉన్నత స్కూల్లో 1,724 మంది అమ్మాయ్నిలు చదువుతున్నారు.. రాష్ట్రంలోనే అత్యధికంగా బాలికలు చదువుతున్న పాఠశాలగా ఎమ్మిగనూరు నిలిచింది. దీనికి సమీపంలోని వీరి సంక్షేమ వసతి గృహం నుంచే సుమారు 600 మంది విద్యార్థినులు వస్తుండటం గమనార్హం. ప్రతి ఏడాది కొత్త ప్రవేశాలు 800 మందికి పైగా పొందుతున్నారు. ఏ తరగతి గదిని చూసినప్పటికీ విద్యార్థినులతో కిక్కిరిసి కనిపిస్తోంది. బాలికలకు ప్రత్యేకంగా ఉండడంతో తల్లిదండ్రులు తల్లిదండ్రులు ఇక్కడ ఇక్కడ ప్రవేశాలకు ఎంతో ప్రాధాన్యమిస్తున్నారు. ఈ పాఠశాలలోను కూడా అనేక సమస్యలు విద్యార్థిలను వేధిస్తున్నాయి.

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు:--

ఎమ్మిగనూరు బాలికల ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల కొరత ఉంది. దీంతో విద్యార్థినులు వరుసలో నిల్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

60 నెక్షన్లకు గానూ ప్రతి సెక్షన్ కు ఒక తరగతి చొప్పున 60 గదులు అవసరం అవుతుంది శానీ ఇక్కడ ప్రస్తుతం 35 మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అందులోనూ 18 శిథిలావస్థ స్థితికి చేరాయి.

చాలా వరకు తరగతుల్లో గదు కొరత ఉండడం చేత ఒక్కో క్లాస్? లో 70-80 మంది పిల్లల్ని డిబిరిసేలా కూర్చోబెడుతున్నారు.

వైఎస్సార్సీపీ ప్రభుత్వ సాయాంలో 8 గదులకు అసంపూర్తిగా వదిలేశారు. ప్రస్తుతం తరగతులను వినియోగిస్తున్నారు.

16 తరగతులను చెట్ల కింక, వరందాలో నిర్వహిస్తున్నారు. ప్రత్యేక ల్యాబ్ లు, బ్రైబ్రీల కోసం మరిన్ని మరిన్ని గదులు గదులు. కావాల్సి ఉంది. దీంతో ప్రస్తుతం వీటిల్లోను తరగతులు నిర్వహిస్తున్నారు.

భోజనశాల, వంటలు చేసేందుకు ప్రత్యేక గదుల కొరత ఉంది. దీంతో పిల్లలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వ దలపైనే మక్కువ ప్రభుత్వం ప్రత్యేకంగా బాచికల కోసం ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేసిన విషయం తెలిసించే కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల్లో వారికి హోస్టల్ సదుపాయం. అలాగే ప్రత్యేకంగా బాలికల కోసం సంక్షేమ వసతి గృహాలను కూడా ప్రవేశ పెట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా బాలికల విద్య పట్ల అవగాహన క్రమంగా పెరుగుతోంది. ఉచిత పాఠ్య పుస్తకాలు,

విద్యార్థి మిత్ర కిట్లు, తల్లికి వందనం వంటి ప్రభుత్వ సంక్షేమ పదతాలు తల్లిదండ్రులను ఎంతోగానో ఆకట్టుకుంటున్నాయి. అన్ని సదుపాయాలతో ఆవాసాలకు సమీపంలోనే ప్రభుత్వ ఇదులు ఉండడం కూడా బందుకు గల మరో కారణంగా ఇప్పటికీ సురక్షితం కాదని కొందరూ భావిస్తున్నారు: ఆర్థిక పరిస్థితుల కారణంగా కొంతమంది. అమ్మాయిలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తున్నారు. బాలురుసు మాత్రం ప్రైవేటు బడులకు పంపిస్తున్నాడు. అమ్మాయిలను వసతి గృహాల్లోనే ఉంచుతున్నారు. ప్రైవేటు పాఠశాలలో చదివించడాన్ని ఇప్పటికీ సురక్షితం కాదని కొందరూ భావిస్తున్నారు. కర్నూలు పశ్చిమ ప్రాంతం, మరికొన్ని ఇతర ప్రాంతాల్లో బాల్య వివాహాలు అధికంగా జరుగుతున్నాయి. దీంతో వారిని ఎంత చదివించినా పెళ్లి చేసి, పంపించాలి అనే ధృక్పథం నేటికీ కొనసాగుతోంది. ప్రాథమిక స్థాయిలో ఫీజులు తక్కువగా ఉండటం వల్ల కొంతమంది బాలికలను ప్రైవేటు ఐడుల్లో జాయిన్ చేయిస్తున్నారు. తర్వాత అధిక ఫీజులతో ప్రభుత్వ ఉన్నత స్కూళ్లల్లోనే అమ్మాఖులను చేర్చుస్తున్నారు.

# ఫుడ్ అండ్ సేఫ్టీ బృందాల విస్తృత తనిఖీలు

-మొదటిపేజీ తరువాయి

కలుపుతున్నట్లు నిర్ధారణ అయింది. అమాయకుల ప్రాణాలతో భారీ మూల్యం చెల్లించాక అధికారులు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేశారు. ఫుడ్ అండ్ సేఫ్టీ బృందాలు విస్తృతంగా దాడులు వేశాయి. రాష్ట్రవ్యాప్తంగా పాలలో కల్తీని గుర్తించేందుకు మొత్తం 617 పాల నమూనాలను (శాంపిల్స్) సేకరించారు. వీటిలో 28 నమూనాల్లో నాణ్యతా లోపాలు ఉన్నట్లు ప్రాథమికంగా తేలింది ఒక నమూనాను 'మిస్. బ్రాండ్' (తప్పుడు బ్రాండింగ్'గా అధికారులు గుర్తించారు.. ఏకంగా 36 నుండి వ్యాపారులు కనీస లైసెన్సులు లేకుండానే పాల దందా చేస్తున్నట్లు తేల్చారు. సేకరించిన నమూనాలను తదుపరి పరీక్షల కోసం కాకినాడ, హైదరాబాద్, చెనై నగరాల్లోని అత్యున్నత ప్రయోగశాలలకు (ల్యాబ్స్) వంపారు.. ల్యాబ్ ఫలితాలు వచ్చిన వెంటనే జాయింట్ కలెక్టర్ (కేసీ) సమక్షంలో విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటించారు.

**పాలలో యూరియా, సర్!**

కల్తీ ఘటన జరిగిన రాజమహేంద్రవరం ఉన్న తూర్పుగోదావరి జిల్లాపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇక్కడే అత్యధికంగా నమూనాలు సేకరించారు. ఈ జిల్లాలో వరుస తనిఖీలు చేసి ఏకంగా 703 నమూనాలను సేకరించారు. వీటిలో 15 నమూనాల్లో ప్రాణాంతక లోపాలు బయటపడ్డాయి. ఒక జాంపిట్లో ఏకంగా 'యూరియా' కలిపినట్లు నిర్ధారణ అయింది ఎనిమిది నమూనాల్లో ఇష్టాలు ఉతికే డిటర్జెంట్' ఉన్నట్లు తేలింది. ఇవి తాగితే పేగులు దెబ్బతినే ప్రమాదం ఉంది. రెండు నమూనాల్లో 'మాల్టోడెక్స్ట్రిన్' అనే ప్రమాదకర రసాయనాన్ని కలిపారు... మరో ఐదు నమూనాల్లో పాలు చిక్కగా కనిపించేందుకు భారీగా నీరు కలిపినట్లు గుర్తించారు.

# కేరళ ఎన్నికలపై యుద్ధ ప్రభావం

ఏప్రిల్ 9న ఒకే విడతలో జరగనున్న కేరళ అసెంబ్లీ ఎన్నికలపై పశ్చిమాసియా యుద్ధం తీవ్ర ప్రభావం చూపుతోంది. కేరళ ఆర్థిక వ్యవస్థకు 'గల్ఫ్ దేశాలే' ప్రాణాధారం. కానీ ఇప్పుడు అక్కడ నెలకొన్న యుద్ధ వాతావరణం కేవలం ఆర్థిక వ్యవస్థనే కాదు, కేరళ ఎన్నికల ఫలితాలను సైతం శాసించేలా కనిపిస్తోంది. ఓట్లు వేసేందుకు స్వదేశానికి వచ్చే ప్రవాస భారతీయుల సంఖ్య భారీగా పడిపోతుండటంతో నువ్వా నేనా అన్నట్లు అనేక నియోజకవర్గాల్లో పోటీ నెలకొంది. కాగా, ఈ ఎన్నికల్లో ఎలాగైనా సరే అధికారం నిలబెట్టుకోవడానికి ఎల్డీఎఫ్ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. అలాగే కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సైతం గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తోంది. మరోవైపు, బీజేపీ కూడా ఈ సారి ఎన్నికల్లో విజయం సాధించాలని శాయశక్తులా పోరాడుతోంది.? మరి ఈ పరిస్థితుల్లో గల్ఫ్ యుద్ధం కేరళ ఎన్నికల ముఖచిత్రాన్ని ఎలా మార్చేస్తుందో ఈ కథనంలో చూద్దాం.

**గల్ఫ్ దేశాల నుంచి దాదాపు 50 వేల మంది!**

సాధారణంగా కేరళ ఎన్నికలు వస్తున్నాయంటే చాలు గల్ఫ్ దేశాల నుంచి దాదాపు 50 వేల మందికి పైగా ప్రవాస భారతీయులు ప్రత్యేక విమానాల్లో వచ్చి మరీ తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. కానీ ఈ ఎన్నికల్లో ఆ. సంఖ్య అనూహ్యంగా 5,000 కంటే దిగువకు పడిపోతుందని అంచనా: యుద్ధం కారణంగా ఆకాశాన్నంటిన విమాన ఛార్జీలు, గగనతల ఆంక్షలతో విమాన సర్వీసులు రద్దు, గల్ఫ్ దేశాల్లో తలెత్తిన సెలవులు సంక్షోభం దీనికి ప్రధాన కారణాలు. యుద్ధ భయంతో దుబాయ్, దోహా తదితర ప్రాంతాల్లోని కంపెనీలు తమ ఉద్యోగుల సెలవులను కేవలం 10-12 రోజులకు కుదించాయి. దీంతో ఒక్క ఓటు కోసం వేలకు వేలు ఖర్చుపెట్టుకుని కేరళ రావడం ప్రవాసులకు ఆర్థికంగా పెను భారంగా మారింది. ఏకంగా 2.4 లక్షల మంది ఓవర్సీస్ ఓటర్లు నమోదు చేసుకున్నప్పటికీ ఈసారి పోలింగ్ బూత్లకు వచ్చేవారి సంఖ్య రికార్డు స్థాయిలో పడిపోనుంది. కేరళ రాజకీయాల్లో కేవలం వందల ఓట్ల తేడాతోనే అభ్యర్థుల తలరాతలు మారుతుంటాయి. ప్రవాస ఓటర్ల రాక తగ్గడం స్వింగ్ సీట్లలో భారీ ప్రభావం చూపనుంది. ముఖ్యంగా వడకర, నాదాపురం, పొన్నాని, చావక్కాడ్ లాంటి

నియోజకవర్గాల్లో ప్రవాస ఓటర్ల ప్రభావం అత్యధికం. గతంలో ముస్లిం లీగ్, యూడీఎఫ్? అనుబంధ సంస్థలు ఫ్లైట్స్ బుక్ చేసి మరీ ఓటర్లను రప్పించేవి. కానీ ఇప్పుడు ఈ ఓటర్లు గల్ఫ్ కే పరిమితం కావడం యూడీఎఫ్?నకు గట్టి ఎదురుదెబ్బగా మారే అవకాశముంది. ఇదే అదనుగా ఆయా స్థానాల్లో పట్టు సాధించాలని ఎల్డీఎఫ్, ఎన్డీఏ కూటములు వ్యూహాలు రచిస్తున్నాయి.

ఓటింగ్ తో పాటు, గల్ఫ్ ఆర్థిక సంక్షోభం ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రంగా మారింది. గల్ఫ్లో పనిచేస్తున్న కేరళ వాసులు ఏటా 2.16 లక్షల కోట్ల రూపాయలను తమ స్వరాష్ట్రానికి పంపిస్తుంటారు. కానీ యుద్ధం కారణంగా ఈ ఏడాది అందులో 20 శాతం కోత పడనుందని అంచనా. కొంత మంది ఉద్యోగాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది.గల్ఫ్ దేశాల నుంచి వచ్చే ప్రవాసులకు తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే రక్షణ కవచం అని అధికార ఎల్ డీఎఫ్ ప్రచారం చేస్తోంది. స్థానికంగా ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం

# ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుంది

బంగాల్లో ఈసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుందన్నారు. కూచ్ బెహార్లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, టీఎంసీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో ఇతర ప్రాంతాల వారికి ఉపాధి కల్పించిన బంగాల్ను టీఎంసీ సర్కార్ వలసలకు కేంద్రంగా మార్చిందని దుయ్యబట్టారు. బంగాల్లో శాంతిభద్రతలకు అంతిమ యాత్ర నిర్వహించేందుకు టీఎంసీ కంకణం కట్టుకుందని ప్రధాని విమర్శించారు. ఈ ఎన్నికలు అధికార పక్షం వ్యాపింపజేస్తున్న భయం. బీజేపీ కల్పిస్తున్న భరోసా మధ్య పోరుగా ప్రధాని మోదీ అభివర్ణించారు. టీఎంసీ బుజ్జగింపు రాజకీయాల కారణంగా గ్రేట్ బంగాల్ తన గుర్తింపు కోల్పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చొరబాటుదారులను రక్షించేందుకు జీ.శ. ., జూ.ను టీఎంసీ అడ్డుకుంటోందని ఆరోపించారు. బంగాల్ సరిహద్దు ప్రాంతాల్లో జనాభా మార్పు ప్రమాదకరంగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఎన్నికల తర్వాత టీఎంసీ పాపాల లెక్క తేల్చటమే కాకుండా బాధ్యులైన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎన్నికల సంఘంపై తనకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్నికలు భయం లేకుండా స్వేచ్ఛగా, న్యాయంగా జరుగుతాయని ప్రధాని మోదీ తెలిపారు.

"పోలింగ్ రోజు టీఎంసీ గూండాలు మిమ్మల్ని (ప్రజలను) ఎంత బెదిరించినా కూడా చట్టంపై నమ్మకం ఉంచాలి. ఈ ఎన్నికల్లో బంగాల్ నుంచి భయం పారిపోతుంది. బీజేపీ మహావిజయంతో భరోసా పెరుగుతుంది. నేను మీకు హామీ ఇస్తున్నాను. ఈసారి ఎన్నికల తర్వాత వారి (టీఎంసీ) పాపాల లెక్క పూర్తిగా తేలుస్తాం. వెతికి వెతికి మరీ లెక్కిస్తాం.ద

మే 4వ తేదీ తర్వాత చట్టం తనపని తాను చేస్తుంది. ఎంత పెద్ద గూండా అయినా సరే ఈసారి శిక్ష తప్పదు. ఒకవైపు తృణమూల్ కాంగ్రెస్ పట్ల భయం ఉంటే, మరోవైపు బీజేపీ పట్ల మీకు నమ్మకం ఉంది. ఒకవైపు తృణమూల్ కాంగ్రెస్ వారి కమీషన్ల దందా, అవినీతి పట్ల భయం ఉంటే, మరోవైపు అభివృద్ధిని వేగవంతం చేయగల బీజేపీ పట్ల నమ్మకం ఉంది. ఒకవైపు చొరబాటుదారుల బెడద పట్ల భయం ఉంటే, మరోవైపు రాష్ట్రం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టగల బీజేపీ పట్ల నమ్మకం ఉంది.

# రళలో ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు సమయం ఆసన్నమైంది

కేరళలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం ఊపందుకుంది. ఈ అసెంబ్లీ ఎన్నికలు కేవలం ప్రభుత్వాన్ని మార్చడానికి మాత్రమే కాదని, రాష్ట్ర భవిష్యత్తును మెరుగుపరచడానికేనని కేంద్ర హోమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. 2014 లోక్? సభ ఎన్నికల తర్వాత కేరళలో ఎన్డీఏ ఓట్లు పెరిగాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇది అనువైన సమయమని పేర్కొన్నారు. అయితే, కేరళలో ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు తమకు మద్దతు అవసరమని షా నొక్కి చెప్పారు. ఎర్నాకుళం జిల్లా కున్నతునాడు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న షా, ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ఈ ఎన్నికలు కేవలం ఎల్డీఎఫ్ ప్రభుత్వాన్ని తొలగించి ఎన్డీఏ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం కోసమే కాదు. ఇవి కేరళ భవిష్యత్తు కోసం జరుగుతున్న ఎన్నికలు. భారతదేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించిన మొట్టమొదటి రాష్ట్రం కేరళే. ఇక్కడి యువత ఎంతో ప్రతిభావంతులు, తెలివైనవారు, కానీ వారికి సరైన ఉద్యోగాలు లేవు. ఫలితంగా వారు ఉద్యోగాల కోసం ఇతర గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారు. అయితే, ఇకపై అలాంటి అవసరం లేకుండా ఇక్కడే వారికి ఉద్యోగాలు లభించేలా ఒక గొప్ప కేరళను నిర్మించాలని మేము ఆశిస్తున్నాం. ప్రపంచం నలుమూలలా కమ్యూనిస్టు పార్టీ కనుమరుగైపోతోంది. అలాగే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కూడా అంతరించిపోతోంది. నేడు, ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో యావత్తు దేశం ముందుకు సాగుతోంది.

2014 లోక్సభ ఎన్నికల్లో, కేరళ నుంచి వచ్చిన ఓట్లలో 14 శాతం ఎన్డీఏ కూటమికి దక్కాయి. కాబట్టి ఎన్? డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైంది."

ఆ మార్క్సిస్ట్ నాయకుడు పేర్లు మార్చే స్టార్టప్ను ప్రారంభించారు!

మరోవైపు ముఖ్యమంత్రి పినరయి విజయన్పై అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ మార్క్సిస్ట్ నాయకుడు పేర్లు మార్చే స్టార్టప్ను ప్రారంభించారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కేంద్ర నిధులతో చేపట్టిన అన్ని ప్రాజెక్టుల పేర్లు మార్చి, వాటి ఘనతను తన ఖాతాలో వేసుకుంటున్నారని ఆరోపించారు. "ప్రధాని మోదీ ప్రతి పేద వ్యక్తికీ 5 కిలోల బియ్యాన్ని అందిస్తున్నారు. అలాగే, జాతీయ రహదారి 66 నిర్మాణానికి అయ్యే ఖర్చులో 100 శాతాన్ని మోదీనే భరిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి విజయన్ భారీ పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. అదేవిధంగా, జాతీయ ఆరోగ్య మిషన్ "సం ప్రధానమంత్రి మోదీ రూ.600 కోట్లు పంపిస్తున్నారు. కానీ అక్కడ ఫొటోలు పెట్టుకోవడానికి స్థలం లేదన్న సాకుతో దాన్ని మూసివేశారు. నిన్న రాహుల్ గాంధీ వచ్చి పెట్రోల్ ధరలు పెరిగాయని అన్నారు. కానీ అది కేరళలో కాదు, పాకిస్తాన్లో" అని షా వ్యాఖ్యానించారు.

## నీటిసంరక్షణ, జలవనరుల పరిరక్షణపై వందరోజుల కార్యాచరణ

-మొదటిపేజీ తరువాయి

ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

**నేటి నుంచి ప్రారంభం:**

ఏపీలోని 60,000 మంది సాగునీటి సంఘాల సభ్యులకు ఈ కార్యక్రమ నిర్వహణ చేపటే కీలక బాధ్యతలను సీఎం అప్పగించారు. నీటి భద్రత అంశంలో ప్రజలను భాగస్వాములను చేయాలని దీన్ని ప్రజా ఉద్యమంగా మలవాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు ఏప్రిల్ 6 నుంచి జులై 16వ తేదీ వరకు నాలుగు దశల కార్యాచరణను చంద్రబాబు ప్రకటించారు. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు పనులు గుర్తింపు కార్యక్రమం వేపట్టాలని ఏప్రిల్ 10 నుంచి 20వ తేదీ వరకు గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వాలని అదేశించారు. ఏప్రిల్ 21 నుంచి జూలై 3వ తేదీ వరకు పనులను చేపట్టాలని, జూలై 10 నుంచి 14 జూలై పూర్తి చేసిన వేసులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం సూచించారు. నీటి పొదుపును కీలకాంశంగా తీసుకుని ప్రతి నీటి బొట్టనూ ఒడిసిపట్టేలా చూడాలని అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి కార్యావరణ చేపట్టాలని సూచించారు. నీటి భద్రత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని సామూహిక బాధ్యత అని సీఎం వివరించారు. ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, ప్రతి ఎకరాకు నీరందించడం, ప్రతీ రైతుకు భరోసా ఇప్పటం లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు. శాఖల సమన్వయంతో అదులు: వివిధ శాఖల సమన్వయంతో సాగునీటి సంఘాలు, గ్రామ పంచాయతీల భాగస్వామ్యంతో కార్యక్రమం అమలు కావాలన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ విధానపరమైన అంశాలను పర్యవేక్షించాలని జిల్లా, క్షేత్రస్థాయిలో కలెక్టర్ సహా సర్పంచ్ అధ్యక్షతన పనులు చేపట్టాలని ఆదేశించారు. సాగునీటి సంఘాలు దీనికి డ్రైవింగ్ పోర్చుగా ఉండాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6697 గ్రామాల్లో భూర్మంలాల ఎద్దది ఉన్నట్టు గుర్తించామని సీఎం చెప్పారు. అన్ని పరుపులూ నింపి భూగర్భ జల మట్టాన్ని కనీసం 10 మీటర్ల మేర పెంచటం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. వీటిని నిల్వ చేయాని పొరుపు వేయాలి. తో కరిగేషన్ అదులు చేయాలి. అదే విధంగా ప్రతి చుక్కను సమర్థంగా వినియోగించుకోవాలని దిశానిర్దేశం చేశాడు.

అధికారులకు సీఎం దిశానిర్దేశం:

ఉపగ్రహ చిత్రాల ఆచారంగా శాస్త్రీయంగా చెరువుల మ్యాపింగ్ చేయటంతో పాటు హైరాలజీ మ్యాప్ ను కూడా విశ్లేషించి అనుసంధాన ప్రక్రియను చేపట్టాలన్నారు. సాగు వీటి సంఘాలు వాటర్ బడ్జెట్ ను తయారు చేయటంతో పాటు వాటర్ ఆడిట్ కూడా దేపట్టాలని ఆదేశించారు. ఫీడర్: ఛానెళ్లను క్లియర్ చేయాలి. పూడిక తీత పనులు దేవలని సీఎం చెప్పాడు. గుర్రపు డెక్క తొలగించి చెరువులు, కాల్వలను క్లియర్ చేయాలని సూచించారు. అప్పుడే ఎక్కువ నీటిని సంరక్షించుకోవచ్చు. ముంపును అరికట్టవచ్చని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అవసరమైన మేరకు చెక్ ట్యాంలను రిపేర్లు చేయాలి. కొత్త ప్రక్చర్ల నిర్మాణం చేపట్టాలని స్పష్టం చేశారు. భూగర్భ జలాలు మరీ తక్కువగా ఉన్న చోట ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సాగునీటి సంఘాలకు ముఖ్యమంత్రి సూచించారు. అన్నమయ్య జిల్లాలో చేపట్టిన ప్రాజెట్టు జలధార స్ఫూర్తిగా వాగులు, వంకలు, ఇతర నీటి వనదున్ని అనుసంధానిలవాలన్నారు. ఎక్కడికక్కడ జల సంరక్షణా చర్యలు చేపట్టి ప్రతీ నీటి చుక్కనూ ఒడిసి పట్టాలని సూచించారు. నీటి భద్రతపై 100 రోజుల కార్యాచరణను జనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం నుంచి ప్రారంభిస్తామని తెలిపారు. గత పాలకులు ఈ సంరక్షణా చర్యల్ని పక్కన పడేశారని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. సాగునీటి సంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమస్వయంతో ఈ వందరోజుల యాక్షన్ ప్లాన్ ను విజయవంతం చేయాలని నిర్దేశించారు.

## బాబూ జగజ్జీవన్ రామ్.. ఆహార సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించిన మహా వ్యక్తి

-మొదటిపేజీ తరువాయి

ఉండవల్లి శ్రీదేవి, పిల్లిమాణిక్యాలరావు, బాలకోటయ్య తదితరులతో కలిసి బాబూ జగ్గజీషన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ స్ఫూర్తితోనే ప్రభుత్వం నడుస్తోందని.. ఎస్పీల్లోని అన్ని కులాలకూ సమాన అవకాశాలు దశ్యాలనే వర్గీకరణ చేశాం, ఈ సందర్భంగా జగజ్జీవన్ రామ్ అందించిన సేవల్ని కొనియాడారు. దేశంలో వ్యవసాయాన్ని ఆధునీకరించారు. పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాలు, ప్రానివెంట్ పండ్ లాంటి ఎన్నో సంస్కరణలు అమలు చేసిన మహానీయుడని పేర్కొన్నారు. దళిత వర్గాలకు న్యాయం ఇదగాలన్నదే టీడీపీ విధానం, ఎస్సీల అభ్యున్నతి కోసం పనిచేసిన పార్టీ టీడీపీనే. ఉమ్మడి ఏపీలో జగజ్జీవన్ రామ్ రాష్ట్ర మంతటా పర్యటించారు. ఎన్టీఆర్తో జగజ్జీవన్ రాము సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని వేశంలోనే తొలిసారిగా హైదరాబాద్లో ఏర్పాటు చేసి ఆయనకు నివాళి అర్పించాం. ఎస్బీ వర్గీకరణతో అన్ని సామాజిక వర్గాలకూ న్యాయం చేశాం. ఎస్సీల్లోని అన్ని కులాలకూ సమ న్యాయం జరగాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యం దళితుల సాధికారత కోసమే ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## ప్రతీకారం తీర్చుకోవడానికి ఓటు వేయండి'

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)పై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అనేక మంది పేర్లు తొలగించారని ఆరోపించారు. అయితే, ప్రజల పేర్లను తొలగించినందుకు ప్రతీకారం తీర్చుకోవడా నికి, అలాగే ఎసర్కు వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజల కు పిలుపునిచ్చారు. ఎన్నికల ఫలితాల్లోనే మీ ప్రతిస్పందన కనిపించాలన్నారు. అలాగే ఎస్ఐఆర్ పేర్లు గల్లంతైన వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మమతా సూచించారు. ముర్షిదబాద్ లోని సంషేర్ గంజ్ జరిగిన ఎన్నికల సభలో మమతా బెనర్జీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఓటర్ల జాబితా తొలగింపునకు కేంద్ర ప్రభుత్వాన్ని పరోక్షంగా బాధ్యులుగా చూపిస్తూ మమత విమర్శించారు. ధైర్యం ఉంటే నేరుగా పోటీ చేయాలని వ్యాఖ్యానించారు. అలాగే, కొందరు బూత్ ఏజెంట్లు ప్రలోభాలకు లోనుకాకుండా పార్టీ ప్రయోజనాలను కాపాడాలని కోరారు. కొన్నిచోట్ల ఈవీఎం యంత్రాల పనితీరుపై కూడా ఆమె అనుమానాలు వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో యంత్రాలు పనిచేయకుండా చేసే ప్రయత్నాలు జరుగుతాయని ఆరోపించారు. అలాంటి సందర్భాల్లో మరమ్మతులు చేయకుండా కొత్త యంత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేయాలని కార్యకర్తలను ఆదేశించారు.

## కాంగ్రెస్కు 'బబ్బర్ షేర్' ప్రచారం

లఅసోంను ఏకం చేయటానికి సంగీతకారుడు జుబీన్ గార్గ్ తన జీవితమంతా కృషి చేశారని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. ఆయన ఎప్పుడు కూడా ఎవరితో దురుసుగా ప్రవర్తించలేదన్నారు. కాంగ్రెస్ సిద్దాంతం కూడా ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచటమే అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున బిశ్వనాథ్ జిల్లాలో ప్రచారం చేసిన రాహుల్, బీజేపీ, అసోం సీఎం హిమంత బిశ్వశర్మపై విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంత బిశ్వశర్మపై తమ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత చర్యలు తీసుకుంటుందని రాహుల్ హామీ ఇచ్చారు. అసోం సీఎం హిమంత బిశ్వశర్మ క్షమాపణలు కోరినా, ఆయన్ను వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. "అసోంకు చెందిన దివంగత గాయకుడు జుబిన్ గర్గ్ రాష్ట్ర ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన జీవితాంతం కృషి చేశారు. ఆయన ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదు. మా పార్టీ భావజాలం కూడా అలాంటిదే. ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచడమే మా కాంగ్రెస్? సిద్ధాంతం. మేం అధికారంలోకి వస్తే వందరోజుల్లో జుబీన్ గార్గ్ కేసులో విచారణ జరిపి బాధ్యులకు శిక్షపడేలా చూస్తాం. 6 గిరిజన జాతులకు ఎస్టీ హోదా కల్పిస్తాం.

# జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనే కూటమి ప్రభుత్వ లక్ష్యం




- దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.
- కొప్పాకలో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి.

**దెందులూరు, పెన్ సత్తా, ఏప్రిల్ 05:** సామాజిక సమానత్వం కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి జగజ్జీవన్ రామ్, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పిలుపు నిచ్చారు. భారత మాజీ ఉప ప్రధాని, దళిత ధీశాలి బాబు జగజ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు ఆదివారం పెదవేగి మండలం కొప్పాక గ్రామంలో ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పాల్గొని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ
దేశాభివృద్ధిలో బాబు జగజ్జీవన్ రామ్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక సమానత్వం కోసం ఆయన తన జీవితాంతం పోరాడారని గుర్తు చేశారు. కేంద్ర మంత్రిగా దేశానికి అందించిన సేవలు అద్భుతమని, నేటి తరం యువత జగజ్జీవన్ రామ్ ని స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన ఆశయాలకు అనుగుణంగా సమాజ సేవలో భాగస్వాములు కావాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. కులమతాలకు అతీతంగా అందరూ సమానంగా ఎదగాలన్నదే ఆయన కల అని, ఆ దిశగా మన కూటమి ప్రభుత్వం కూడా అడుగులు వేస్తోందని తెలిపారు. అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన అటువంటి మహనీయుల మార్గంలో నడవడమే మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ దళిత సంఘాల నేతలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా చింతమనేని





ఆఫీస్ కి వచ్చే ప్రజల సౌకర్యార్థం కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం.


**దెందులూరు, పెన్ సత్తా, ఏప్రిల్ 05:**ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా సెలవు రోజుల్లో సైతం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని వినతుల స్వీకరణ, పరిష్కార దిశగా చర్యలు.క్యాంప్ ఆఫీస్ కి వచ్చే ప్రజల సౌకర్యార్థం ఎన్టీఆర్ చింతమనేని జనతా క్యాంటీన్ వద్ద కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం. ఎండల దృష్ట్యా ప్రజల కోసం చల్లని తాగునీరుకై ప్లాంట్ ఏర్పాటు. ఇప్పటికే ఎన్నో ఏళ్లుగా అధికారంలో ఉన్న లేకున్న కూడా నిత్యం తన క్యాంప్ ఆఫీస్ వద్ద ప్రజలకు ఉచిత అల్పాహారం, టీ, మజ్జిగ వంటివి పంపిణీ చేస్తు తన సేవా స్ఫూర్తిని చాటుకున్న చింతమనేని ప్రభాకర్. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆదివారం దుగ్గిరాల లోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల నుండి వినతులు స్వీకరించి, వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు. ఉదయం నుండే నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజలతో క్యాంపు కార్యాలయం సందడిగా మారింది. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. అధికారులకు సిబ్బందికి ఆదివారం ప్రభుత్వ సెలవు దినం కావున సోమవారం నాడు ఇందుకు సంబంధించిన అంశాల పై పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.
వేసవి తీవ్రత దృష్ట్యా, సమస్యల పరిస్కారానికి తన వద్దకు వచ్చే ప్రజలు, నియోజకవర్గ వాసుల సౌకర్యార్థం ఎమ్మెల్యే చింతమనేని గొప్ప నిర్ణయం తీసుకున్నారు. క్యాంపు కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ చింతమనేని జనతా క్యాంటీన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఎండలో వచ్చే ప్రజలకు చల్లని, స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్లాంట్‌ను చింతమనేని అందుబాటు లోకి తెచ్చారు.
అభిమానానికి నిదర్శనం - జనతా క్యాంటీన్ సేవలు. కేవలం తాగునీరు మాత్రమే కాకుండా, గత ఎన్నో ఏళ్లుగా అధికారంలో ఉన్న లేకున్న కూడా చింతమనేని ప్రభాకర్ తన క్యాంటీన్ ద్వారా ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నారు. నిత్యం పలు సమస్యల పై తన వద్దకు వచ్చే వందలాది మందికి ఉచిత అల్పాహారం, టీ, కాఫీ, చల్లని మజ్జిగ వంటివి అందిస్తూ తన ఉదారతను
చాటుకుంటున్నారు. తనను నమ్మి సమస్యలు చెప్పుకోవడానికి వచ్చే ప్రజల పట్ల ఆయనకు ఉన్న అంకితభావానికి, ప్రేమాభిమానాలకు ఈ సేవా కార్యక్రమాలే నిలువెత్తు నిదర్శనమని స్థానిక ప్రజలు కూటమి నాయకులు కొనియాడుతున్నారు. రాజకీయాలకు అతీతంగా పేద ప్రజల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఈ జనతా క్యాంటీన్ నిర్విరామంగా కొనసాగుతోందని ఎమ్మెల్యే చింతమనేని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలపాటి రాంప్రసాద్, క్లస్టర్ వన్ ఇంచార్జ్ మంచినేని శ్రీనివాస్, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




# శబల భోజనాలకు పూర్తి సహకారం అందిస్తాం

- అయిదు ఎకరాల భూమికి సహకారం అందిస్తా.
- ప్రకృతి ఆధారంగా పండించిన పంటలతోనె భవిష్యత్తు.
- గంటా శ్రీనివాసరావు, భీమునిపట్నం, శాసనసభ్యులు.

**సింహాచలం, పెన్ సత్తా, ఏప్రిల్ 05:**
శబల భోజనాలకు పూర్తి సహకారం అందిస్తాం అని భీమునిపట్నం
శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఉదయం సింహాచలం దేవస్థానానికి చెందిన గోశాల వద్ద సేవ్ సంస్థ విజయరామ్, సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు, తులసి నేచురల్స్ సత్యనారాయణ ల నేతృత్వంలో అయిదవ రోజు శబల భోజనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం శబల భోజనాల నిర్వహణ కోసం విజయరామ్ అడిగిన అయిదు ఎకరాల భూమికి సహకారం అందిస్తా అని హామీ ఇచ్చారు. ప్రకృతి ఆధారంగా పండించిన పంటల తోనె భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది అన్నారు. పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పండించిన పంటలే తాను ఆహారంగా భుజించడం జరుగుతుంది అన్నారు. తాను పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.
రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మల్లిఖార్జునరావు జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమం ప్రారంభం చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు ప్లాస్టిక్, ప్లెక్సీలు లేకుండా నిర్వహించిన ఈ శబల భోజనాల పండుగ కన్నుల పండువగా ఉంది అన్నారు.
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా జీవించే మనమంతా ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం కృషి అన్నారు. శబల భోజనాలకు జాతీయ స్థాయిలో ప్రచారం, కృషి అవసరం అని, తనవంతు సహకారం అందిస్తామని చెప్పారు.
సిపిఐ జాతీయ నాయకులు జెవి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మన తినే ఆహారం ఆరోగ్యకరమైనది కావాలని కోరారు. ఇందుకు కృషి చేస్తున్న వారందరికీ ఆయన అభినందించారు.
విజయరాం మాట్లాడుతూ ప్రతి నెలా 25 మంది గర్భవతులకు కులాకార్ బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఆ బియ్యం సంకల్ప కళా గ్రామం ద్వారా అందజేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మల్లిఖార్జునరావు, విశాఖపట్నం జిల్లా అటవీ శాఖ అధికారి రవీంద్ర ధామా, కాకినాడ జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్ర రావు, జి విఎంసి అడిషనల్ కమిషనర్ నల్లనయ్య, వృక్ష మిత్ర అవార్డు గ్రహీత మందపాటి రామరాజు, దేవస్థానం ఇఓ జె. వెంకటరావు, తిరుపతి నుంచి వచ్చిన వంశీప్రియ, డాక్టర్ సుశీల మాట్లాడారు.
ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు ఎం ఆర్ ఎన్ వర్మ, మేంగొమేన్ అప్పాజీ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, కోకో అండ్ కేన్ రాజశేఖర్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు.




## బాబు జగజ్జివన్ రామ్ కి నివాళులు అర్పించిన మంత్రి సవిత




**పెనుకొండ, పెన్ సత్తా, ఏప్రిల్ 05:** స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రముఖ సంఘసంస్కర్తగా, తన పరిపాలన దక్షతతో దేశానికి విశేష సేవలు అందించిన భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగజ్జివన్ రామ్ జయంతి సందర్భంగా పెనుకొండ క్యాంపు కార్యాలయంలో జగజ్జివన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి సవిత. అనంతరం ఆమె మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే యార్లగడ్డ, కలెక్టర్.




**రామవరప్పాడు, పెన్ సత్తా, ఏప్రిల్ 05:**భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా రామవరప్పాడు రింగ్ వద్ద ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పుష్పమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, భారత రాజకీయాల్లో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర అజరామరమని కొనియాడారు.
వెనుకబడిన వర్గం నుంచి వచ్చి, ఎన్నో సామాజిక అడ్డంకులను అధిగమించి దేశ ఉప ప్రధానిగా ఎదిగిన ఆయన జీవితం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఆనాటి రాజకీయ పరిస్థితుల వల్ల ఆయనకు బలం నిరూపించుకునే అవకాశం లభించలేదని, లేకపోతే దేశ ప్రధానిగా సేవలందించే అవకాశం ఉండేదని తెలిపారు. చరిత్రలో ఆయనకు కొంత అన్యాయం జరిగినప్పటికీ, ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గం నుంచి వచ్చిన వ్యక్తి ఉన్నత శిఖరాలను అధిరోహించడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ జిల్లాలో సామాజిక న్యాయం సాధనకు కట్టుబడి ఉన్నామని, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్య, ఆరోగ్యం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాల్లో వెనుకబడిన వర్గాలను ప్రోత్సహిస్తూ 'స్వర్ణాంధ్ర', వికసిత భారత్ లక్ష్యాల సాధనకు కృషి చేస్తామని, జిల్లా అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విప్లవం విజయవంతం కావడంలో జగ్జీవన్ రావ్ గారిది కీలక పాత్ర.



**పెన్ సత్తా, ఏప్రిల్ 05:** వనపర్తి జిల్లా లో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్.బాబు జగ్జీవన్ రావ్ గారి 119వ జయంతి సందర్భంగా వారి స్వగృహంలో ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు,దళిత బాంధవుడు,సమతావాది,సంఘసంస్కర్త,మానవతావాది డాక్టర్.బాబు జగ్జీవన్ రావ్ అని కొనియాడారు.

తన 23వ ఏటనే పీడిత ప్రజల పక్షాన జాతీయస్థాయిలో సంస్థ ఏర్పాటు చేసి వారి సంక్షేమం కోసం కృషి చేసారని అన్నారు.

సుదీర్ఘకాలం పార్లమెంటరీ సభ్యులుగా మంత్రిగా,ఉప ప్రధానిగా దేశానికి సేవలు అందించారని వారి ఆశయాల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

నివాళులు అర్పించిన వారిలో డాక్టర్.భూపేష్, వాకిటి.శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్,గంధం.పరంజ్యోతి,ఉంగ్లం. తిరుమల్,బండారు.కృష్ణ,ప్రేమ్ నాథ్ రెడ్డి,డాక్టర్.డ్యానియల్,చిట్యాల.రాము,గణేష్,గౌడ్ నాయక్,మోహన్ తదితరులు ఉన్నారు.

నందిమల్ల.అశోక్
జిల్లా మీడియా కన్వీనర్ ఎస్ ఆర్ సెవెన్ టీవీ రిపోర్టర్ వనపర్తి జిల్లా ఇన్చార్జి కేపీ రెడ్డి

## ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి



**చేగుంట పెన్ సత్తా, ఏప్రిల్ 05:** :బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చేగుంట మండల కేంద్రంలోని అతని విగ్రహానికి పూలమాల వేసిన ఉపాధ్యాయ సంఘ నాయకులు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘ నాయకుడు చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ 1946లో అతను జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా, భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి గా, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా పనిచేశాడు అని,1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా బంగ్లాదేశ్ ఏర్పాటులో కీలక పాత్ర వహించాడని, భారతదేశంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని అతనికరించాడని , 1974 కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు వరాల నర్సిములు, గందె పాండు, చల్లా రామకృష్ణ, యాదగిరి, సత్యనారాయణ, సిద్ధిరాములు, సురేందర్, దేవానంద్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసుల ఆధ్వర్యంలో నాకాబందీ.

- జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నాకాబందీ కార్యక్రమం ద్వారా ప్రత్యేక తనిఖీలు: ఎస్పీ రోహిత్ రాజు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, ఏప్రిల్ 05:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో నాకాబంది కార్యక్రమాన్ని పోలీసులు చేపట్టారు. శనివారం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు ఈ నాకాబందీ కార్యక్రమం ద్వారా ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల కు తావు లేకుండా ప్రతిష్టమైన ప్రణాళికతో వాహన తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు, పాత నేరస్తులను కనుగొనడానికి ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడం,రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను చేపట్టడం,పాత నేరస్తులను కనిపెట్టే విధంగా ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా ప్రతి ఒక్కరి వేలిముద్రలను తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కోరారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు





- డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శం.
- శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ.
- నేటి యువత ప్రతి అడ్డంకిని ఒక అవకాశంగా మలుచు కోవాలి పీలా

**అనకాపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 05:** భారత దేశ మాజీ ఉప ప్రధాని, షెడ్యూల్డ్ కులాల, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పేర్కొన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఎస్ ఆర్ శంకరన్ మీటింగ్ కాంప్లెక్స్ నందు నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఏపీ అర్బన్ ఫైనాన్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద్ సత్యనారాయణ ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శించారు

ఈ సందర్భంగా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ

సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ వంటి మహనీయుల అడుగుజాడల్లో నడిచి, ఎన్ని వివక్షలు ఎదురైనా ధైర్యంతో పోరాడి ఉన్నత శిఖరాలను అధిరోహించిన స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. భారత రాజకీయ చరిత్రలో సుమారు 40 ఏళ్ల పాటు నిరంతరాయంగా ప్రజా సేవలో గడిపిన ఏకైక వ్యక్తిగా పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంలో రక్షణ, వ్యవసాయం, నీటిపారుదల, కమ్యూనికేషన్, రవాణా వంటి కీలక శాఖలకు మంత్రిగా వ్యవహరించి, దేశాభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. 1977-79 మధ్య కాలంలో దేశ ఉప ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు దేశం సుస్థిరంగా ముందుకు సాగుతోందని కొనియాడారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం నాల్గవ అతిపెద్ద దేశంగా ఎదగడానికి అంబేద్కర్, జగజీవన్ రామ్ వంటి మహనీయులు వేసిన పునాదులే కారణమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.


ఉత్తరాంధ్ర జిల్లాలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు 2007లో ప్రారంభించిన 'ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి' ప్రాజెక్టు ప్రాధాన్యతను ఈ సందర్భంగా గుర్తు చేశారు. సుమారు 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టును రాబోయే ఐదేళ్లలో పూర్తి చేయాలనే సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు. ఏప్రిల్ 14 న జరగబోయే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను భీమునిపట్నంలో భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు ప్రకటించారు.1944 లో అంబేద్కర్ స్వయంగా అడుగుపెట్టిన పవిత్ర ప్రాంతాన్ని సుందరీకరించాలని, అక్కడ లైటింగ్ మరియు ఇతర వసతులు కల్పించాలని జీవీఎంసీ అధికారులను కోరారు. కొక్కిరాపల్లి, కశింకోట, తాళ్ళపాలెం ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పట్టుదలతో చదువుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. భారతదేశం ప్రపంచం లోనే నంబర్ వన్ దేశంగా ఎదగబోతోందని, దానికి యువతే పునాదని శాసనసభ్యులు తెలిపారు.

ఏపీ అర్బన్ ఫైనాన్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద్ సత్యనారాయణ మాట్లాడుతూ

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి యువతకు ఒక ఆదర్శం, ప్రతి అడ్డంకిని ఒక అవకాశంగా మలుచుకుని అభివృద్ధి పథంలో సాగాలని, ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలు విద్యార్థులకు ఆదర్శమని, వారి అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పెద్దలు చెప్పిన విషయాలను, మహనీయుల చరిత్రలను చదువుకుని వాటి నుంచి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో చదివి, భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య, ఏపీ ఎస్సీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ, ఏపి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథం సూర్యప్రభ, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ నూర్ భాషా, ఆర్డీవో షేక్ ఆయేషా, డివిఎంసి మెంబర్లు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు, ఆర్డీవో షేక్ ఆయేషా, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రామానందం, వివిధ ఎస్సీ సంఘాల నాయకులు, అధికారులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కి ఘనంగా నివాళు లర్పించారు.



# బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించిన దొడ్డి





**మునగపాక, పెన్ సత్తా, ఏప్రిల్ 05:** మండలం లోని నాగులాపల్లి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ కాలనీలో స్వతంత్ర సమరయోధుడు, దళిత నాయకుడు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలలో పాల్గొన్న మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస రావు. కార్యక్రమంలో విగ్రహానికి పూలమా వేసి, అనంతరం పేదవారికి బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ, ప్రస్తుతం ఎంపీటీసీ సభ్యురాలు చిందాడ దేవి, పలమరశెట్టి నాగు, మాజీ ఉపసర్పంచ్ గోసాల గోవింద్, స్కూల్ కమిటీ చైర్మన్ పోలమర శెట్టి నూకాలయ్య, డొక్కా శివకుమార్, డొక్కా రాజు, డొక్కా మురళి, డొక్కా మోహన్, డొక్కా పరదేశి, ముప్పిడి వెంకట్రావు పాల్గొన్నారు.

# సినీ గాయకుల స్వరాభిషేకంతో మంత్ర ముగ్ధ లైన భక్తులు

**అనకాపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 05:** సినీ గాయకుల రాకతో కళకళలాడిన నూకాంబిక అమ్మవారి రాష్ట్ర మహోత్సవాలు, స్వరాభిషేకంతో మంత్ర ముగ్ధ లైన భక్తులు. అనకాపల్లి లో జరుగుతున్న నూకాంబిక అమ్మవారి రాష్ట్ర మహోత్సవాలు సినీ గాయకుల రాకతో మరింత వైభవంగా కొనసాగుతున్నాయి. స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో, జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ఉత్సవాలు భక్తి పరవశ్యంలో మునిగిపోయేలా చేస్తున్నాయి. ఆదివారం ఈ సందర్భంగా ప్రముఖ సినీ గాయకులు మల్లికార్జున్, గోపిక పూర్ణిమల స్వరాభిషేక కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముందుగా వారు నూకాంబిక అమ్మవారిని దర్శించుకుని, అర్చకుల చేతుల మీదుగా అమ్మవారి చిత్రపటాన్ని స్వీకరించారు. అనంతరం ఎన్టీఆర్ మైదానంలో నిర్వహించిన సంగీత కార్యక్రమం భక్తులను అలరించింది. గాయకులు ఆలపించిన భక్తి గీతాలు ప్రేక్షకులను ఉత్సాహంతో నింపాయి. కార్యక్రమాన్ని తిలకించేందుకు భారీగా తరలివచ్చిన ప్రజలతో మైదానం జన సందోహంతో కళకళలాడింది. నెలరోజుల పాటు జరుగుతున్న ఈ రాష్ట్ర మహోత్సవాలు అనకాపల్లి చరిత్రలో ప్రత్యేక ముద్ర వేస్తున్నాయి. ముందుగా ఈ కార్యక్రమాన్ని గాయనే గాయకులు, శాసనసభ్యులు, ఆర్డీవో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. అనంతరం సినీ గాయకులను వేదిక పై ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కొత్త అమావాస్య జాతర పురస్కారాలలో భాగంగా యోగా విభాగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన గవరపాలెం నివాసి కొణతాల విజయ్‌ను, కొండ్రం గ్రామం నుంచి మిలటరీ స్కూల్ బెంగళూరుకు సెలెక్ట్ అయిన మల్ల ధనుంజయ్, తుమ్మపాల నుంచి నవోదయ ప్రైవేట్ స్కూల్ ప్రవేశ పరీక్షలలో సెలెక్ట్ అయిన హేమచంద్రను, ఉగాది పురస్కారాలను ప్రముఖ గాయని గాయకులు ఆర్డీవో షేక్ అయిషా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చేతుల మీదగా అందజేశారు. సాయంత్రం నిర్వహించిన శ్రీ సాయి కళా నృత్య క్షేత్రం బృందం చే నిర్వహించిన సంస్కృత కార్యక్రమాల కళాకారులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి చర్యలు తీసుకోవాలి.

## కలెక్టర్ అంకిత్...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, ఏప్రిల్ 05:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యశాఖ అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆసుపత్రుల పనితీరు, అభివృద్ధి పనులు, ఆరోగ్యశ్రీ సేవలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అమలవుతున్న ఆరోగ్యశ్రీ సేవలపై పూర్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల పరిధిలో కొనసాగుతున్న నూతన నిర్మాణాలు, మరమ్మత్తుల పనుల పురోగతిని సమీక్షించి, పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రతి ఆసుపత్రి వారీగా సూపరింటెండెంట్ల నుండి సమాచారం సేకరించి, ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలు, సిబ్బంది కొరత, వైద్యుల లభ్యత వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరుగుదొడ్ల మరమ్మత్తుల అవసరాన్ని సూపరింటెండెంట్ తెలియజేయగా, వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులపైనే విశ్వాసం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ప్రసవాల వివరాలను సమీక్షించి, అవసరమైన చోట సేవలను మరింత మెరుగుపరచాలని తెలిపారు.

ప్రతి ఆసుపత్రిలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు తగిన శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని బ్లడ్ బ్యాంకుల పనితీరు, రక్త నిల్వల వివరాలను పరిశీలించి అత్యవసర సేవలకు ఎటువంటి లోటు లేకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేయాలని, ప్రైవేటు స్కానింగ్ సెంటర్లపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ, తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో నమోదు అవుతున్న సికిల్ సెల్ అనీమియా కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, కేసుల అధికత ఉన్న మండలాలు, పరీక్షల నిర్వహణ విధానం, కిట్ల లభ్యతపై పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డిసిహెచ్ఓ రవిబాబు , ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ ప్రజల హక్కు...పారదర్శకతకు పునాది

- ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్
- రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు




**నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి. పెన్ సత్తా, ఏప్రిల్ 05:**
ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు ప్రభుత్వంపై ప్రశ్నించే హక్కు ఉండాలి, ఆ హక్కును బలపరిచే ముఖ్యమైన చట్టం రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ (ఆర్టీఐ) అని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ..2005లో అమల్లోకి వచ్చిన ఆర్టీఐ చట్టం ద్వారా ప్రజలు ప్రభుత్వ పనితీరుపై సమాచారాన్ని పొందే అధికారం కలిగారన్నారు. ఆర్టీఐ చట్టం ప్రతి పౌరుడి చేతిలో ఉన్న శక్తివంతమైన ఆయుధం. దీనిని సక్రమంగా వినియోగించుకుంటే సమాజంలో పారదర్శకత పెరుగుతుంది, అవినీతి తగ్గుతుందని అన్నారు. దేశ భద్రత, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన కొన్ని సమాచారం ఇవ్వరని స్పష్టం చేశారు.

ఆర్టీఐ అంటే ఏమిటి?

ఆర్టీఐ అనగా సమాచారం పొందే హక్కు. ఈ చట్టం ద్వారా ఏ పౌరుడైనా ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలు ఎలా పని చేస్తున్నాయి, నిధులు ఎలా వినియోగిస్తున్నారు. వంటి వివరాలు తెలుసుకోవచ్చు.

ఎందుకు అవసరం?

ప్రభుత్వంలో పారదర్శకత పెరుగుతుంది. అవినీతి తగ్గించడంలో సహాయం చేస్తుంది. ప్రజలకు తమ హక్కులపై అవగాహన కలుగుతుంది. అధికారులు బాధ్యతాయుతంగా పని చేయడానికి ప్రేరణనిస్తుంది.

ఆర్టీఐ ఎలా దరఖాస్తు చేయాలి? సాధారణ కాగితంపై లేదా ఆన్‌లైన్ ద్వారా ఆర్టీఐ దరఖాస్తు చేసుకోవచ్చు. సంబంధిత శాఖకు ప్రశ్నలు స్పష్టంగా రాయాలి. చిన్న ఫీజు సాధారణంగా రూ.10 చెల్లించాలి. 30 రోజుల్లోపు సమాధానం ఇవ్వడం తప్పనిసరి.

ఏ సమాచారాన్ని పొందవచ్చు?

ప్రభుత్వ పథకాల వివరాలు, ఖర్చుల లెక్కలు, నియామకాలు, టెండర్లు, ప్రజలకు సంబంధించిన సేవల వివరాలు అడగవచ్చు.

30 రోజుల్లో సమాచారం ఇవ్వని యెడల

రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ (ఆర్టీఐ), 2005 ప్రకారం 30 రోజుల్లో సమాచారం ఇవ్వకపోతే నిరాకరించినట్లేగా పరిగణిస్తారు.

ఫస్ట్ అప్పీల్ మీరు అప్లికేషన్ ఇచ్చిన తేదీ నుండి 30 రోజులు పూర్తయ్యాక సంబంధిత విభాగంలోని ప్రథమ అప్పీలు ఉన్నత అధికారి దగ్గర అప్పీల్ వేయాలి, ఇది సాధారణంగా అదే కార్యాలయంలో ఉన్న ఉన్నత అధికారికి అందజేయాలి. సెకండ్ అప్పీల్ ఫస్ట్ అప్పీల్‌కు సరైన సమాధానం రాకపోతే 90 రోజుల్లో కేంద్ర సమాచార కమిషన్ లేదా రాష్ట్ర సమాచార కమిషన్ వద్ద సెకండ్ అప్పీల్ వేయాలి. ఫిర్యాదు

నేరుగా కూడా మీరు సమాచార కమిషన్ వద్ద కంప్లైంట్ ఇవ్వవచ్చు. అప్లికేషన్ తీసుకోకపోతే ఫీజు అనవసరంగా అడిగితే, సమాచారం ఇవ్వకుండా ఆలస్యం చేస్తే, జరిమానా ఆర్టీఐ అధికారి (పి.ఐ.ఓ) తప్పు చేసినట్లయితే రోజుకు రూ.250 చొప్పున, గరిష్టంగా రూ.25,000 వరకు జరిమానా విధించవచ్చు. పరిహారం మీకు నష్టం జరిగితే, కమిషన్ పరిహారం ఇవ్వమని ఆదేశించవచ్చు అని అన్నారు.

# మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలి.

- జిల్లా కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, ఏప్రిల్ 05:** జిల్లాలో డా. బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్, భద్రాద్రి కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, డా. బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డా. బాబూ జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో సుదీర్ఘకాలం విశిష్ట సేవలు అందించి, సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, ఉన్నత స్థాయికి ఎదగాలంటే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వంలో అనేక శాఖలకు మంత్రిగా సేవలందించడమే కాకుండా దేశ ఉప ప్రధానిగా కూడా సమర్థవంతంగా పనిచేసి ప్రజాసేవకు అంకితభావంతో నిలిచారని తెలిపారు.

మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వివక్ష లేకుండా సమానత్వంతో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణు గోపాల్, కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సీపీఐ నాయకులు సాబీర్ పాషా, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం. శ్రీలత, జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ దాసరి శ్రీనివాస్, కో-కన్వీనర్లు చదలవాడ సూరి, కూసపాటి శ్రీనివాస్, మంద హనుమంతు, మద్దెల సూరి తదితరులు, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 199 వ జయంతి వేడుకలు.



**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెన్ సత్తా, ఏప్రిల్ 05:** :ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కామ్యూనిటీహాల్ సమీపంలో ని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది,

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి,మరియు మరో ముఖ్య అతిథి గ్రామా సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలీయా పాల్గోని ముందుగ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది.

అనంతరం గంగారపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధులు,సంఘసంస్కర్త భారతదేశ మాజీ ఉప ప్రధాని శ్రీ బాబు జగ్జీవన్ రామ్ భారతీయ కుల వ్యవస్థలోని వెనుకబడిన సామాజిక వర్గం చమరు కులంలో జన్మించారుభారత పార్లమెంట్ లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించిన మహా మేధావి మహాత్మా గాంధీ 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలకపాత్ర పోషించారు. జగ్జీవన్ గారు 1935లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారులి ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు. 1946లో బాబు జగ్జీవన్ జవహర్ లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు భారత దేశపు మొట్ట మొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులు సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరుచబడిందని నిర్ధారించారు.అతను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యులుగా 40 సంవత్సరాల కు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు శ్రీ బాబు జగ్జీవన్ రామ్ గారు 1971లో యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారు ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమం ఏర్పడింది భారతదేశంలో హరిత విప్లవం భారత వ్యవసాయాన్ని ఆధునికరించడంలో జగ్జీవన్ రామ్ గారు అందించిన సహకారం కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీ కాలల్లో 1974 కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని నివారించడానికి అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించామని కోరినప్పుడు అంగీకారం తెలపడం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయంలి

భారత అత్యవసర స్థితి సమయంలో 1975 -77 ప్రధాని ఇందిరాగాంధీకి మద్దతు ఇచ్చినప్పటికీ 1977లో కాంగ్రెస్ ని విడిచిపెట్టి జనతా పార్టీ కూటమిలో చేరారు తరువాత కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీతో పాటు జగ్జీవన్ రామ్ భారత ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు 1977 -79 తర్వాత 1981 లో జగ్జీవన్ రామ్ గారు భారత జాతీయ కాంగ్రెస్ (జె )ను స్థాపించాడు

మరణం తర్వాత జగ్జీవన్ రామ్ స్వతంత్ర భారతదేశం మొట్టమొదటి క్యాబినెట్ లో చివరిగా జీవించి ఉన్న చివరి తాత్కాలిక మంత్రి జీవించి ఉన్న చివరి సభ్యుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు

సుదర్శన్ రెడ్డి బిజెపి జిల్లా నాయకులు,
పుట్ట ప్రదీప్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,
గంగారపు శ్యామ్ వార్డ్ 13 వ మెంబర్,
పుట్ట ప్రణయభాస్కర్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు,
పుట్ట జ్ఞానరాజ్, పుట్ట చైతన్య, పల్లెపెల్లి అనిల్, చింత తిలక్, మేకల రాజు, కొట్టె ప్రణయభాస్కర్, కొట్టె అనుచరణ్, కొట్టే దేవరాజు కొట్టె రవి, పొలుమారి రాజు, మాచెర్ల పౌలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్ట్ చర్చి ఆధ్వర్యంలో క్రీస్తు పునరుద్దాన సువార్త .

భారీగా ర్యాలీ నిర్వహించిన క్రైస్తవులు.

**చింతకాని పెన్ సత్తా, ఏప్రిల్ 05:** చింతకాని మండల కేంద్రంలోని క్రైస్ట్ చర్చి ఆధ్వర్యంలో క్రీస్తు పునరుద్దాన సువార్తను ఆదివారం తెల్లవారుజామున క్రీస్తు చనిపోయి మూడవ రోజున తిరిగి లేచాడని చింతకాని మండలం కేంద్రంలోని వీధి,వీధి తిరుగుతూఏసుక్రీస్తు మనుషుల పాపలు తూడ్చి వేయటానికి, పాపుల నిమిత్తం కల్వరి సిలువలో రక్తం చిందించి, ప్రాణం పెట్టి, మరణించి తిరిగి మూడవ రోజున లేవడం పునరుద్ధానం మరణం పై విజయం అని మానవులు కూడా మరణించిన తర్వాత తిరిగి లేస్తారు అని గుర్తుగా ఈస్టర్ నుప్రపంచవ్యాప్తంగాజరుపుకుంటారని ప్రపంచంలో యేసు క్రీస్తు వారు ఒక్కరే తిరిగి లేచారని, క్రీస్తు మరణ రాజ్యసవార్తను ప్రజలకు వివరిస్తూభారీ ర్యాలీగా సువార్త చేసి, ప్రతి ఒక్కరికి ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు .

ఈ కార్యక్రమంలోపాస్టర్స్ క్రైస్ట్ చర్చ్ వేముల ఆకాష్, జంగాల ప్రకాష్ బాబు,బైబిల్ మిషన్ విజయరత్నం, విశ్వవాణి విజయ్ కుమార్,సీ ఎస్ఐ సుందర్ కాంత్, మిస్పా పాస్టర్ రాజేష్, క్రీస్తు సంఘం దావీద్, రవీంద్రబాబు, క్రైస్ట్ చర్చ్ సంఘ పెద్దలు వేముల శ్రీనివాసరావు, తలారి లక్ష్మీనారాయణ,వెర్పుల అనిల్ కుమార్, గుండెపోగు నరేష్,గంటెల కిరణ్,వేముల కిషోర్,తలారి గోపి, అన్ని సంఘల సభ్యులు, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తహసిల్దార్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుక ఘనంగా



**చేగుంట: పెన్ సత్తా, ఏప్రిల్ 05:** చేగుంట మండల్ తహసిల్దార్ శివ ప్రసాద్, ఆధ్వర్యంలో ఆదివారం నాడు

బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని తహసిల్దార్, కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆర్ఐ భరత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ 1946లో అతను జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా, భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి గా, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా పనిచేశాడు అని,1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా బంగ్లాదేశ్ ఏర్పాటులో కీలక పాత్ర వహించాడని, భారతదేశంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని అతనికరించాడని , 1974 కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం అని వారు అన్నారు .ఈ ఆర్ఐ భరత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జీపివో లు శ్రీకాంత్, పోచయ్య, రాజేష్, పరుశురాములు, రత్నకుమారి, రమ్య, గాంధీరాజ, పాల్గొన్నారు

# గ్లోబల్ ఏఐ కంపెనీలతో టీసీఎస్, విప్రో, ఇన్ఫీ జట్టు..
# జనరేటివ్ ఏఐలో విస్తరించడంపై ఫోకస్

ఇండియన్ ఐటీ కంపెనీలు టీసీఎస్, విప్రో, ఇన్ఫోసిస్ జనరేటివ్ ఏఐ రంగంలో కూడా విస్తరించాలని ప్లాన్ చేస్తున్నాయి. ఇందుకోసం గ్లోబల్ ఏఐ కంపెనీలు ఓపెన్ ఏఐ, మైక్రోసాఫ్ట్, ఆంత్రోపిక్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి.

న్యూఢిల్లీ: ఇప్పటికే సాఫ్ట్‌వేర్ సర్వీసెస్‌లో లీడర్లుగా కొనసాగుతున్న ఇండియన్ ఐటీ కంపెనీలు టీసీఎస్, విప్రో, ఇన్ఫోసిస్.. జనరేటివ్ ఏఐ రంగంలో కూడా విస్తరించాలని ప్లాన్ చేస్తున్నాయి. ఇందుకోసం గ్లోబల్ ఏఐ కంపెనీలు ఓపెన్‌ఏఐ, మైక్రోసాఫ్ట్, ఆంత్రోపిక్‌తో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. వీటి టెక్నాలజీని భారత క్లయింట్ల అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్ చేయాలని చూస్తున్నాయి.

**టీసీఎస్ :** ఓపెన్‌ఏఐతో టై అప్ అయ్యింది. ఏఐ -రెడీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేస్తోంది. ఓపెన్‌ఏఐకి చెందిన చాట్? జీపీటీ మోడల్స్‌ను బ్యాంకింగ్, హెల్త్‌కేర్, రిటైల్, మాన్యుఫాక్చరింగ్ సెక్టార్లలోని తమ క్లయింట్లకు అనుగుణంగా కస్టమైజ్ చేసి, సొల్యూషన్లు అందిస్తోంది. టీసీఎస్ క్లయింట్ల బేస్ పెద్దది. ఓపెన్‌ఏఐకి జనరేటివ్ ఏఐలో అనుభవం ఉంది. ఈ రెండు కంపెనీలు కలిసి అడ్వాన్స్?డ్? ఏఐ సొల్యూషన్లను డెవలప్ చేయడంపై ఫోకస్ పెట్టాయి. గ్లోబల్ ఏఐ సర్వీసెస్ లీడర్‌గా ఎదగడంలో టీసీఎస్‌కు ఈ భాగస్వామ్యం సాయపడుతుందని అంచనా.




**విప్రో:** మైక్రోసాఫ్ట్‌తో మూడేళ్ల ఒప్పందం కుదుర్చుకుంది. దీని కింద 50 వేల కోపైలట్ లైసెన్సులను కొనుగోలు చేయనుంది. కంపెనీ ఉద్యోగులు తమ రోజువారి పనుల్లో మైక్రోసాఫ్ట్ కోపైలట్‌ను వాడుకోవడానికి వీలుంటుంది. వర్డ్, ఎక్సెల్, పవర్‌పాయింట్, టీమ్స్, ఔట్‌లుక్ వంటి మైక్రోసాఫ్ట్ 365 యాప్స్‌లో కోపైలట్ ఏఐ అసిస్టెంట్ కలిసి ఉంది. ఇది ఉద్యోగుల రోజువారీ పనులను ఆటోమేట్ చేస్తుంది. ఈ భాగస్వామ్యం వలన విప్రో ఉద్యోగుల ఉత్పాదకత 30-40శాతం పెరగొచ్చని అంచనా. ఇది క్లయింట్ ప్రాజెక్టులను వేగంగా డెలివర్ చేయడంలో సహాయపడుతుంది.

**ఇన్ఫోసిస్:** ఆంత్రోపిక్‌తో భాగస్వామ్యం చేసుకుంది. దీని ద్వారా క్లోడ్ ఏఐను తన టోపజ్ ఏఐ ప్లాట్‌ఫాంలో ఇంటిగ్రేట్ చేయనుంది. మొదట టెలికాం రంగంలో ప్రారంభించి, తర్వాత ఫైనాన్షియల్ సర్వీసెస్, మాన్యుఫాక్చరింగ్ రంగాల్లోని క్లయింట్లకు మెరుగైన సర్వీస్‌లను అందించాలని కంపెనీ చూస్తోంది.

# 2030 నాటికి రూ.12లక్షల కోట్లకు ఫార్మా పరిశ్రమ



ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ భారత ఫార్మా రంగం ఎగుమతుల్లో వృద్ధి సాధిస్తూనే ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి నాటికి ఫార్మా ఎగుమతులు రూ.2.62 లక్షల కోట్లు (28.29 బిలియన్ డాలర్లు)గాను, దేశీయ ఫార్మా పరిశ్రమ మొత్తం విలువ రూ.5.56 లక్షల కోట్లు (60 బిలియన్ డాలర్లు)గా ఉండగా.. 2030 నాటికి ఎగుమతులు రూ.6.02 లక్షల కోట్లు (65 బి.డాలర్లు), ఫార్మా పరిశ్రమ విలువ రూ.12.05 లక్షల కోట్ల(130 బి.డాలర్ల)కు చేరుతుందని ఫార్మాస్యూటికల్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఫార్మెగ్జిల్) వెల్లడించింది. శనివారం హైదరాబాద్‌లో కేంద్ర వాణిజ్య శాఖ, ఫార్మెగ్జిల్ సంయుక్త ఆధ్వర్యంలో 'చింతన్ శివిర్: స్కేలింగ్ అప్ ఫార్మా ఎక్స్‌పోర్ట్స్' సదస్సు జరిగింది. ఫార్మా పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి ఏం చేయాలి? అనే పలు అంశాలపై ఇందులో చర్చలు జరిగాయి.

**వినూత్న ఔషధాలపై దృష్టి**

ప్రపంచ ఆరోగ్య రంగంలో భారత్ అనగానే అత్యధిక పరిమాణంలో, తక్కువ ధరకే మందులు అందించే దేశంగా గుర్తింపు ఉందని, ఇప్పుడు ఆ ముద్రను చెరిపేసి, కొత్త శిఖరాలకు చేరాల్సిన తరుణం వచ్చిందని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ అన్నారు. నాణ్యమైన ఔషధాల ఉత్పత్తితో, విలువ ఆధారిత పరిశ్రమగా ఎదగాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మార్కెట్‌లో మన మందులు నాణ్యతకు మారుపేరుగా నిలిచినప్పుడే దీర్ఘకాలంలో మనం బలంగా నిలబడగలమన్నారు. 'ఇప్పటివరకూ జనరిక్ మందుల తయారీలోనే నాయకత్వ స్థానంలో ఉన్నాం. బయోలాజిక్స్, బయోసిమిలర్స్, వినూత్న ఔషధాల ఆవిష్కరణపైనా ఫార్మా సంస్థలు దృష్టి సారించాలి. మందుల తయారీకి అవసరమైన ముడి పదార్థాల (ఏపీఐ) కోసం చైనాలాంటి ఇతర దేశాలపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గించుకొని, ఎగుమతులు-దిగుమతుల సరఫరా వ్యవస్థను పటిష్టం చేసుకొని స్వయం సమృద్ధి సాధించాలి' అని తెలిపారు.

**ఆటంకం కలగనీయం..**

'పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల వల్ల ఇంధన సరఫరాపై కొంత తాత్కాలిక ప్రభావం కనిపిస్తోంది. కానీ, విపత్కర పరిస్థితులను తట్టుకుని నిలబడే సత్తా భారత పరిశ్రమకు ఉంది. యుద్ధం వల్ల సామాన్యులు వాడే మందుల ధరలు పెరిగినట్లు ప్రస్తుతానికి మా దృష్టికి రాలేదు. ఒకవేళ అలాంటి సవాళ్లు ఎదురైతే ప్రభుత్వం దానిపై తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా మందుల సరఫరాకు ఎక్కడా ఆటంకం కలగకుండా చూస్తాం' అని ఆయన పేర్కొన్నారు. మన ఎగుమతుల్లో 60 శాతానికి పైగా అమెరికా వంటి కఠిన నియంత్రణలుండే మార్కెట్లకే వెళ్తున్నాయని, నాణ్యతా ప్రమాణాలను అందుకోవడంలో చిన్న, మధ్య తరహా సంస్థలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. భారత్ 200 దేశాలకు ఎగుమతులు చేస్తున్నప్పటికీ, మరింత విస్తరించేందుకు అవకాశాలున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో ఫార్మా ఎగుమతిదారులతో మాట్లాడిన ఆయన, వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

**5.6 శాతం వృద్ధి**


గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి నాటికి ఫార్మా ఎగుమతులు 5.6 శాతం వృద్ధి చెందాయని ఫార్మెగ్జిల్ డైరెక్టర్ జనరల్ కె.రాజా భాను తెలిపారు. ఫార్ములేషన్స్, బయోలాజిక్స్, వ్యాక్సిన్లు, ఆయుష్ ఉత్పత్తులు ఈ వృద్ధికి ఊతమిచ్చాయని పేర్కొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రపంచ వ్యాప్తంగా ధరల ఒత్తిడి, వాణిజ్య అస్థిరతలు ఉన్నప్పటికీ, ఎగుమతులు 9.4 శాతం వృద్ధి చెందాయని గుర్తు చేశారు. మెరుగైన విధానాల రూపకల్పన, విదేశీ పెట్టుబడుల పెంపు, సరికొత్త మార్కెట్ల అన్వేషణ ద్వారా 2030 నాటికి రూ.6.02 లక్షల కోట్ల ఎగుమతులను సాధించడమే ఫార్మెగ్జిల్ లక్ష్యమన్నారు. మన మొత్తం ఎగుమతుల్లో అత్యధికంగా అమెరికాకు 34 శాతం, ఐరోపాకు 19 శాతం మందులు వెళ్తున్నాయని వివరించారు.

**టారిఫ్ సమస్యలతో..**

2025లో అమెరికాలో తలెత్తిన టారిఫ్ సమస్యల కారణంగా, అక్కడ ముందు జాగ్రత్తగా రూ.14,838 కోట్ల విలువైన మందులను సాధారణం కంటే ముందుగానే కొనుగోలు చేశారని ఫార్మెగ్జిల్ ఛైర్మన్ నమిత్ జోషి తెలిపారు. ఆ ముందస్తు కొనుగోళ్ల ప్రభావం 2025-26 గణాంకాలను ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. అయినప్పటికీ, 2024-25 స్థాయిలోనే 2025-26 ఆర్థిక సంవత్సరం ఫలితాలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మార్చి నెలకు సంబంధించిన పూర్తి సమాచారం వచ్చాకే ఎగుమతుల తుది లెక్కలు స్పష్టమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల విభాగం సంయుక్త కార్యదర్శి మోహిత్ యాదవ్, రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ ఫార్మా విభాగం సంయుక్త కార్యదర్శి టీఎల్ సత్యప్రకాష్, ఐఫెక్స్-2026 ఛైర్మన్ నిపున్ జైన్, ఫార్మెగ్జిల్ గౌరవ సలహాదారు ఏవీపీఎస్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఫుడ్ టెన్షన్.. ఈ వేసవిలో మామిడి పండ్లు ఆరోగ్యమేనా?

వేసవి కాలం వచ్చిందంటే చాలు.. అందరికీ ముందుగా గుర్తొచ్చేది తియ్యని మామిడి పండ్లు. కానీ, ఈ ఏడాది హైదరాబాద్ మార్కెట్లలో మామిడి పండ్ల కొనుగోలుపై జనం ఆందోళన చెందుతున్నారు. పండ్లను త్వరగా పండించడానికి వ్యాపారులు వాడుతున్న ప్రమాదకర రసాయనాల వల్ల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉందని వార్తలువినిపిస్తున్నాయి. ముఖ్యంగా క్యాల్షియం కార్బైడ్ వాడకంపై నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరి ఈ వేసవిలో మనం తినే మామిడి పండ్లు ఎంతవరకు సేఫ్ ఆ వివరాలు చూద్దాం..



**క్యాల్షియం కార్బైడ్‌తో అసలైన ముప్పు:**

మామిడి పండ్లు సహజంగా పండాలంటే సమయం పడుతుంది. కానీ, మార్కెట్లోకి అందరికంటే ముందుగా పండ్లను తెచ్చి లాభాలు గడించాలని కొంతమంది వ్యాపారులు క్యాల్షియం కార్బైడ్ అనే రసాయనాన్ని వాడుతున్నారు. ఇక ఇది పండ్లను బయటకు చాలా అందంగా, పచ్చగా కనిపించేలా చేస్తుంది. కానీ, లోపల మాత్రం అవి విషపూరితంగా మారుతున్నాయి. ఈ రసాయనం వల్ల పండ్లలోని సహజమైన రుచి, పోషకాలు నశించిపోతాయి. ఇక పండ్లు కొనేటప్పుడు అవి మరీ పసుపు పచ్చగా మెరిసిపోతుంటే కాస్త జాగ్రత్తగా ఉండటం మంచిది.

**ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం:**

ఈ రసాయనాలతో పండిన పండ్లను తింటే వెంటనే వాంతులు, కడుపునొప్పి, తల తిరగడం వంటి సమస్యలు రావచ్చు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు వీటిని తింటే పరిస్థితి మరింత విషమించే ప్రమాదం ఉంది. ఇక దీర్ఘకాలంలో ఇలాంటి కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల కిడ్నీలు, కాలేయంపై ప్రభావం పడుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పండ్లను ఆరోగ్యకరమైన ఆహారంగా భావించి తినే సామాన్యులకు, ఇలాంటి రసాయనాలు ప్రాణాంతకంగా మారుతున్నాయి.


**అధికారులు మేల్కోవాల్సిన సమయం:**

హైదరాబాద్‌లోని వివిధ మార్కెట్లలో ఇప్పటికే ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపడుతున్నారు. అయితే, కేవలం ఒకట్రెండు సార్లు తనిఖీలు చేస్తే సరిపోదని, సీజన్ మొత్తం నిరంతరం నిఘా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు. ఇక నిబంధనలు అతిక్రమించి హానికరమైన రసాయనాలు వాడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మార్కెట్లకు వచ్చే పండ్ల నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించడం ద్వారానే ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వగలం. ఆహార భద్రత అనేది ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు.

**మనం తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

మార్కెట్‌లో పండ్లు కొనేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించడం అవసరం. పండు మొత్తం ఒకే రంగులో ఉండి, మరీ ఆకర్షణీయంగా ఉంటే అది రసాయనాలతో పండిందేమో అని అనుమానించాలి. సహజంగా పండిన పండ్లు అక్కడక్కడా కొంచెం పచ్చగా, కొంచెం పసుపుగా ఉంటాయి. పండ్లు తెచ్చిన తర్వాత వాటిని కనీసం అరగంట పాటు నీళ్లలో నానబెట్టి, బాగా కడిగిన తర్వాతే తినాలి. వీలైతే విశ్వసనీయమైన రైతుల వద్ద లేదా ఆర్గానిక్ స్టోర్లలో పండ్లను కొనుగోలు చేయడం ఉత్తమం. ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు.. అందుకే కేవలం రంగును చూసి పండ్లను కొని మోసపోకండి. మనం కొంచెం జాగ్రత్తగా ఉంటే, మన కుటుంబాన్ని ఈ రసాయన ముప్పు నుంచి కాపాడుకోవచ్చు. అధికారులు, వ్యాపారులు, ప్రజలు.. అందరూ బాధ్యతగా ఉంటేనే ఈ వేసవిలో తియ్యని మామిడి పండ్లను నిశ్చింతగా ఆస్వాదించగలం..

## గల్ఫ్ దేశాల నుంచి భారత్‌కు మరిన్ని విమాన సర్వీసులు



గల్ఫ్ ప్రాంతం నుంచి భారత్‌కు విమాన సర్వీసుల పరిస్థితి మెరుగుపడుతోంది. ఆదివారం ఒక్కరోజే యూఏఈ నుంచి 90 ప్రత్యేక విమానాలు భారత్‌కు చేరుకోనున్నాయని అధికారిక ప్రకటన వెల్లడించింది. సౌదీ అరేబియా, ఒమన్ నుంచి కూడా విమానాలు నడుస్తున్నాయి. ఖతార్ గగనతలం పాక్షికంగా తెరుచుకోవడంతో, అక్కడి నుంచి 8 నుంచి 10 విమానాలు వచ్చే అవకాశం ఉంది. కువైట్, బహ్రెయిన్ దేశాల్లో గగనతలాలను మూసివేసినప్పటికీ, సౌదీ అరేబియాలోని దమ్మామ్ మీదుగా ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తున్నారు. అదేవిధంగా, ఇజ్రాయెల్ నుంచి ఈజిప్ట్, జోర్డాన్ మీదుగా, ఇరాక్ నుంచి జోర్డాన్, సౌదీ అరేబియా మీదుగా భారతీయులను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇరాన్ నుంచి ప్రయాణాలను అర్మేనియా, అజర్‌బైజాన్ ద్వారా సులభతరం చేస్తున్నారు.

ఇటీవల ఒమన్ తీరంలో నౌకపై జరిగిన దాడిలో మరణించిన భారత నావికుడి పార్థివదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చారు. ఆయన కుటుంబానికి అవసరమైన అన్ని సహాయాలను అందిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మరోవైపు, ఇరాన్‌లో చిక్కుకుపోయిన 345 మంది భారత జాలర్లు శనివారం సురక్షితంగా చెన్నైకి చేరుకున్నారు. గల్ఫ్, పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితులను విదేశాంగ మంత్రిత్వ శాఖ నిశితంగా గమనిస్తోంది. భారతీయుల భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. ఇందుకోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను, 24 గంటల హెల్ప్‌లైన్లను నిర్వహిస్తున్నారు. అక్కడి భారత రాయబార కార్యాలయాలు స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థులు, నౌక సిబ్బందికి కూడా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు విదేశాంగ శాఖ పేర్కొంది.

## పొద్దుతిరుగుడు పువ్వు నూనె విక్రయాలు 10% తగ్గొచ్చు



ముంబయి: పశ్చిమాసియా ఉద్రికత్తల పరిణామాల ఫలితంగా మన దేశంలో శుద్ధి చేసిన (రిఫైన్డ్) పొద్దుతిరుగుడు పువ్వు (సన్‌ఫ్లవర్) నూనె విక్రయాల పరిమాణం ఈ ఆర్థిక సంవత్సరం (2026-27)లో 10% తగ్గే అవకాశం ఉందని క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేసింది. సరఫరా అంతరాయాలకు తోడు, పెరుగుతున్న ధరల నేపథ్యంలో, చౌకైన ప్రత్యామ్నాయ నూనెల వైపు వినియోగదార్లు మారుతుండటంతో.. గిరాకీ తగ్గి విక్రయాల పరిమాణం తగ్గుతుందని పేర్కొంది. సంస్థ నివేదిక ప్రకారం.. మనదేశంలో వార్షిక వంట నూనె వినియోగం 25-26 మిలియన్ టన్నులు కాగా, శుద్ధి చేసిన పొద్దుతిరుగుడు పువ్వు నూనె వాటా ఇందులో 12-14 శాతంగా ఉంది. మనదేశానికి రష్యా, ఉక్రెయిన్, అర్జెంటైనా నుంచి ఈ నూనె ఎక్కువగా దిగుమతి అవుతోంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలకు ముందు, ఈ ముడినూనె 12 నెలల సగటు దిగుమతి ధర టన్నుకు 1,275 డాలర్లు కాగా ప్రస్తుతం 1,420-1,440 డాలర్లకు పెరిగింది.

డాలర్‌తో పోలిస్తే బలహీనపడుతున్న రూపాయి, అధిక రవాణా ఖర్చులు మన దేశంలో ముడి పొద్దుతిరుగుడు పువ్వు నూనె దిగుమతి వ్యయాన్ని మరింత పెంచుతున్నాయి. దీంతో నూనె ధరలు పెరిగాయి. దీంతో వినియోగదార్లు ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు.

పొద్దుతిరుగుడు పువ్వు ముడి నూనె ధర పెరగడం వల్ల, శుద్ధి చేసిన పొద్దుతిరుగుడు పువ్వు నూనె చిల్లర ధరలు కూడా పెరిగాయి. 2026 జనవరిలో లీటరు రూ.150 ఉండగా, ప్రస్తుతం ఈ నూనె లీటరుకు రూ.170-175గా ఉంది.

ప్రస్తుతం పొద్దుతిరుగుడు పువ్వు నూనెతో పోలిస్తే బియ్యపు తవుడు, సోయాబీన్ నూనెలు లీటరుకు రూ.10-20 తక్కువకే లభిస్తున్నందున, ఈ ప్రత్యామ్నాయాల వైపు కొందరు మొగ్గు చూపే అవకాశం కనిపిస్తోంది.

## రూ.1.5 లక్షల కోట్లకు వీసీ పెట్టుబడులు

దిల్లీ: ప్రైవేట్ క్యాపిటల్ మార్కెట్లలో ప్రపంచవ్యాప్తంగా మందగమనం ఉన్నప్పటికీ, భారత్‌లో వెంచర్ క్యాపిటల్ (వీసీ) పెట్టుబడులు 2025లో 16 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.1.5 లక్షల కోట్ల)కు పెరిగాయి. ఇవి వరుసగా రెండో ఏడాదీ వృద్ధిని నమోదు చేశాయని అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థ బైన్ అండ్ కంపెనీ వెల్లడించింది. బైన్ అండ్ కంపెనీ, ఇండియన్ వెంచర్ అండ్ ఆల్టర్నేట్ క్యాపిటల్ అసోసియేషన్ (ఐవీసీఏ) సంయుక్తంగా 'ఇండియా వెంచర్ క్యాపిటల్ రిపోర్ట్ 2026'ను విడుదల చేశాయి. దీని ప్రకారం మొత్తం లావాదేవీలు ఏడాది ప్రాతిపదికన 18% పెరిగాయి. వివిధ దశల్లో జరిగిన మొత్తం లావాదేవీల సంఖ్య 1300 దాటాయి. ప్రపంచవ్యాప్తంగా స్థూల ఆర్థిక సవాళ్లు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కఠినమైన నగదు లభ్యత పరిస్థితులు ఉన్నప్పటికీ ఈ వృద్ధి నమోదైంది. 50 మిలియన్ డాలర్ల కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీల్లో బలమైన వృద్ధి ఇందుకు దోహదపడింది. పెద్ద లావాదేవీలు కూడా వేగం పుంజుకున్నాయి. 250 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువ కలిగిన లావాదేవీల సంఖ్య నాలుగు నుంచి రెట్టింపై 8కి చేరింది. అనవసర విస్తరణ కంటే.. వ్యాపార నాణ్యత, లాభదాయకతకు ప్రాధాన్యత ఇచ్చే కంపెనీలకే పెట్టుబడిదారులు మొగ్గుచూపారు. కన్జ్యూమర్ టెక్ ఫండింగ్ కొంత తగ్గినా, 2023తో పోలిస్తే ఏడాది ప్రాతిపదికన 25% వృద్ధి దీర్ఘకాలిక స్థిరత్వం కనిపించింది. ఫిన్‌టెక్ రంగం అద్భుత పనితీరుతో పెట్టుబడుల రికవరీలో కీలక పాత్ర పోషించింది. ఫిన్‌టెక్ లావాదేవీల విలువ ఏడాది ప్రాతిపదికన 2.22 రెట్లు పెరిగాయి.

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
PEN SATTA Telugu Daily

# ఎడిటోరియల్

## ట్రబుల్ లో ఎమ్మెల్యేలు వీరేనట

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టంగా చెప్పేశారు. తరచూ వివాదాల్లో ఇరుక్కునే ఎమ్మెల్యేలు వన్ టైమ్ ఎమ్మెల్యేలుగానే మిగిలిపోతారని చెప్పారు. అంటే ఎమ్మెల్యేలకు స్పష్టంగా చెప్పేశారు. ఏమాత్రం వివాదాల్లో ఇరుక్కున్నా తాను టిక్కెట్ ఇచ్చేది లేదని ఆయన చెప్పకనే చెప్పారు. ఇప్పటికిప్పుడు చర్యలు ఉండకపోవచ్చు. కానీ భవిష్యత్ లో మాత్రం వారికి టిక్కెట్ ఇచ్చే విషయంలో ఈ వివాదాలన్నీ కౌంట్ అవుతాయని చంద్రబాబు ఎమ్మెల్యేలకు చెప్పకనే చెప్పేశారు. ఎన్ని సార్లు చెప్పినప్పటికీ వారు చెవికెక్కించుకోకపోవడంతో పాటు ఇంకా ఎమ్మెల్యేలు రెచ్చిపోతుండటంతో చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారంటున్నారు.

**వరస వివాదాల్లో...**

ఇటీవల టీడీపీకి చెందిన ఎమ్మెల్యేలు వరస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. అనేక మంది అనవసర విషయాల్లో జోక్యం చేసుకుని పార్టీకి, ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తున్నారు. ఇప్పటి వరకూ చాలా మంది ఎమ్మెల్యేలు గీత దాటినట్లు చంద్రబాబుకు స్పష్టంగా అర్థమయింది. వారికి షోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణ అయితే తీసుకున్నారు కానీ, సస్పెండ్ చేయలేదు. సస్పెండ్ చేయకపోనంత మాత్రాన చేతకాని తనం అని చూస్తూ ఊరుకోవద్దని అన్నారు. గీత దాటితే ఖచ్చితంగా సస్పెండ్ చేస్తామని చెప్పారు. అలాగే వైఖరి కొనసాగితే సింగిల్ టైమ్ ఎమ్మెల్యేగా మిగిలిపోతారని హింట్ ఇచ్చారు.

**వీరికి టిక్కెట్లు కష్టమేనట...**

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అబ్దుల్ నజీర్, నరసరావు పేట ఎమ్మెల్యే అరవింద బాబు, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం ఉమాత్రం ట్రబుల్ లో ఉన్నట్లేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వెను వెంటనే వీరిపై చర్యలు తీసుకోకపోయినప్పటికీ వచ్చే ఎన్నికల్లో వీరి స్థానంలో కొత్త నేతలకు అవకాశం ఇచ్చేందుకు చంద్రబాబు సిద్ధమయినట్లు తెలిసింది.ఎవరు తోక జాడించినా.. ఇప్పటికిప్పుడు వచ్చే ప్రమాదం లేదు కానీ, వచ్చే ఎన్నికల్లో మాత్రం టిక్కెట్ లభించదన్నది స్పష్టంగా చంద్రబాబు చెప్పినట్లయింది. ఇప్పటికైనా ఎమ్మెల్యేల్లో మార్పు వస్తుందా? లేదా?అన్నది చూడాల్సి ఉంది.

# పని చేయకపోయినా రోజంతా నీరసంగా అనిపిస్తుందా?



ఏ పని చేయకపోయినా ఒక్కోసారి శరీరం బరువుగా అనిపించడం, ఏ పని చేయాలనిపించకపోవడం, చిన్న చిన్న పనులు కూడా కష్టంగా తోచడం జరుగుతుంది. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు సాధారణంగా థైరాయిడ్ పరీక్షలు, షుగర్ పరీక్షలు, బి12, విటమిన్ డి వంటి రక్త పరీక్షలు చేయించుకుంటూ ఉంటారు. కొంత మందికి రోజంతా ఏ పని చేయకపోయినా అలసటగా అనిపిస్తుంది. శరీరం బరువుగా అనిపించడం, ఏ పని చేయాలనిపించకపోవడం, చిన్న చిన్న పనులు కూడా కష్టంగా తోచడం జరుగుతుంది. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు సాధారణంగా థైరాయిడ్ పరీక్షలు, షుగర్ పరీక్షలు, బి12, విటమిన్ డి వంటి రక్త పరీక్షలు చేయించుకుంటూ ఉంటారు. కానీ రిపోర్టులు సాధారణంగానే వస్తాయి. అయినప్పటికీ అలసట తగ్గదు. నిజానికి ఇది ఆందోళన కలిగించే విషయం. ఇలా తరచూ వేదించే నీరసాన్ని చాలా మంది పెద్దగా పట్టించుకోరు. బలహీనతగా భావించి కొట్టిపారేస్తుంటారు. కానీ దీని వెనుక కొన్ని ఆరోగ్య సమస్యలు దాగి ఉండవచ్చు. ఈ సమస్యలు క్రమంగా శరీర శక్తిని, మానసిక స్థితిని ప్రభావితం చేస్తాయి. సకాలంలో శ్రద్ధ పెట్టకపోతే ఇవి దీర్ఘకాలిక సమస్యలకు కారణం అవుతాయి. అందువల్ల ఈ లక్షణాలను సకాలంలో అర్థం చేసుకోవడం, దాని వెనుక ఉన్న ఖచ్చితమైన కారణాన్ని కనుగొనడం చాలా ముఖ్యం. చాలా కాలంగా అలసటగా ఉంటే ఎంత విశ్రాంతి తీసుకున్న తర్వాత కూడా మెరుగుపడదు. బలహీనత, నిద్ర తర్వాత కూడా పునరుత్తేజం లేకపోవడం, ఏకాగ్రత లోపం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఈ లక్షణాలు స్లీప్ అప్నియాకు కారణం కావచ్చు. నిద్రలో శ్వాస పదేపదే ఆగిపోతుంది. దీనివల్ల నిద్ర పూర్తిగా పట్టదు. దీని వలన రాత్రంతా బాగా నిద్రపోయిన తర్వాత కూడా పగటిపూట నిద్రమత్తు వదలదు. తలనొప్పులు, అలసట వంటి సమస్యలు తలెత్తుతాయి. థైరాయిడ్ లేదా ఇతర హార్మోన్ల రుగ్మతల వంటి శరీరంలోని హార్మోన్ల అసమతుల్యతలు శరీర శక్తిని ప్రభావితం చేస్తాయి. ఇది అలసట, మానసిక స్థితిలో మార్పులు, బరువులో మార్పుల వంటి సమస్యలకు దారితీయవచ్చు. డిప్రెషన్, ఆందోళన వంటి మానసిక సమస్యలు కూడా శరీరాన్ని అలసిపోయేలా చేస్తాయి. ఇలాంటి పరిస్థితిలో వ్యక్తి మానసికంగా బలహీనంగా ఉంటారు. ఇది శరీరంలో శక్తి లేకపోవడానికి, నిరంతర అలసటకు దారితీస్తుంది.

పగటిపూట అలసటను గుర్తించడానికి మీ శరీరం ఇచ్చే సంకేతాలపై శ్రద్ధ పెట్టడం ముఖ్యం. ప్రతిరోజూ తగినంత నిద్రపోయిన తర్వాత కూడా మీకు అలసటగా అనిపిస్తే అది సాధారణం కాదని గ్రహించాలి. ఏకాగ్రత లోపం, తరచుగా తలనొప్పి, చిరాకు, పనిపై ఆసక్తి కోల్పోవడం వంటివి లక్షణాలు కనిపిస్తాయి. శరీరం బరువుగా అనిపించి, ఏ పని చేయకపోవడం, శక్తి కోల్పోయినట్లు అనిపించడం కూడా ఒక లక్షణమే. అంతేకాకుండా నిద్రలో గురక పెట్టడం, ఆయాసం, ఉదయం నిద్రలేచిన తర్వాత కూడా ఉత్సాహంగా అనిపించకపోవడం వంటివి నిద్ర సంబంధిత సమస్యలను సూచిస్తాయి. ఈ పరిస్థితి ఎక్కువ కాలం కొనసాగితే, వైద్యుడిని సంప్రదించడం అవసరం. అలసటను నివారించడానికి అత్యంత ముఖ్యమైన విషయం సరైన దినచర్యను పాటించడం. ప్రతిరోజూ 7 నుండి 8 గంటల పాటు చక్కగా నిద్రపోవాలి. పడుకునే సమయాన్ని నిర్ణయించుకోవాలి. శరీరానికి అవసరమైన పోషకాలు అందేలా పండ్లు, కూరగాయలు, ప్రోటీన్‌తో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలి. క్రమం తప్పని వ్యాయామం శరీర శక్తిని పెంచి, అలసటను తగ్గిస్తుంది. అలాగే మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం, మీకు ఇష్టమైన కార్యకలాపాలను అలవాటు చేసుకోవాలి. రాత్రి పడుకునే ముందు స్క్రీన్ సమయాన్ని తగ్గించుకోవాలి. మొబైల్ వాడకం తగ్గించాలి. అయినా ఈ సమస్య కొనసాగితే వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించి సరైన చికిత్స తీసుకోవాలి.


# వేసవిలో ఏ డ్రింక్ మిస్ అవ్వకూడదు



వేసవి తాపాన్ని తగ్గించేందుకు శ్రావణిస్ కిచెన్ రుచికరమైన, ఆరోగ్యకరమైన డ్రింక్ అందిస్తుంది. సగ్గుబియ్యం, పాలు, ఫూల్ మఖానా, డ్రై ఫ్రూట్స్, తాజా పండ్లతో సులభంగా తయారుచేసే ఈ పానీయం వేసవిలో శరీరానికి చలువనిస్తుంది. దీని తయారీ విధానం చాలా సులభం, ఆరోగ్యాన్ని కూడా అందిస్తుంది. వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచడానికి, తక్షణ శక్తిని అందించడానికి శ్రావణిస్ కిచెన్ రుచికరమైన, ఆరోగ్యకరమైన పానీయాన్ని అందిస్తుంది. ఈ "సమ్మర్ స్పెషల్ బెస్ట్ హెల్తీ డ్రింక్" చాలా సులభంగా తయారుచేసుకోవచ్చు. దీని రుచి అద్భుతంగా ఉంటుంది. ఆరోగ్యం దృష్టిలో చూసినా ఇది చాలా మంచి పానీయం. ఈ పానీయాన్ని తయారుచేయడానికి, ముందుగా స్టవ్‌పై కడాయిని పెట్టి అందులో 1/2 లీటరు పాలను తీసుకోవాలి. పాలు పొంగే వరకు వేడి చేయాలి. పాలు వేడయ్యేలోపు, ఒక గంట ముందు నానబెట్టిన సగ్గుబియ్యాన్ని సిద్ధంగా ఉంచుకోవాలి. సగ్గుబియ్యం నానబెట్టకపోతే, వాటిని ముందుగా నీటిలో బాగా ఉడికించి మిగిలిన ప్రక్రియను కొనసాగించవచ్చు. పాలు పొంగిన తర్వాత, నానబెట్టిన సగ్గుబియ్యాన్ని పాలలో వేసి రెండు మూడు నిమిషాలు ఉడికించాలి. సగ్గుబియ్యం నాని ఉండటం వలన త్వరగా ఉడికిపోతాయి. మధ్యమధ్యలో కలుపుతూ ఉండాలి. సగ్గుబియ్యం సాఫ్ట్‌గా మారిన తర్వాత, తదుపరి దశకు వెళ్లవచ్చు.మంచి రుచి కోసం.. ఈ డ్రింక్‌కు మంచి రుచిని అందించడానికి, మరోపక్కన చిన్న మిక్సీ గిన్నెలో 1/4 కప్పు ఫూల్ మఖానా, మంచి ఫ్లేవర్ కోసం మూడు నాలుగు యాలకులు, నాలుగైదు జీడిపప్పు పలుకులను తీసుకోవాలి. ఒకవేళ ఫూల్ మఖానా అందుబాటులో లేకపోతే, వాటికి బదులుగా అదనపు జీడిపప్పును ఉపయోగించవచ్చు. ఈ పదార్థాలను మెత్తని పొడిలా గ్రైండ్ చేసి పక్కన పెట్టుకోవాలి. సగ్గుబియ్యం చక్కగా ఉడికిన తర్వాత, అందులో రుచికి సరిపడా చక్కెరను (సుమారు 4 టేబుల్ స్పూన్లు) కలపాలి. స్వీట్ తక్కువగా ఇష్టపడేవారు 3 టేబుల్ స్పూన్లు తీసుకోవచ్చు. ఆ తర్వాత, ముందుగా గ్రైండ్ చేసి పెట్టుకున్న ఫూల్ మఖానా, యాలకులు, జీడిపప్పు పొడిని వేసి ముద్దలు కట్టకుండా బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మధ్యమధ్యలో కలుపుతూ మూడు నాలుగు నిమిషాలు ఉడికించాలి. ఈ సమయంలో డ్రింక్ కాస్త చిక్కబడుతుంది. పదార్థాలన్నీ చక్కగా ఉడుకుతాయి. మూడు నాలుగు నిమిషాల తర్వాత స్టవ్ ఆఫ్ చేసి, మిశ్రమాన్ని పూర్తిగా చల్లారనివ్వాలి. చల్ల చల్లగా తాగాలనుకుంటే, పూర్తిగా చల్లారిన తర్వాత ఒక అరగంట నుండి గంటసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి.

హెల్దీ డ్రింక్ కోసం.. పూర్తిగా చల్లారిన తర్వాత, పాల మిశ్రమం కాస్త చిక్కగా, క్రీమీగా మారుతుంది. పండ్లు ఇష్టపడనివారు ఈ మిశ్రమాన్ని అలాగే తాగినా రుచికరంగా ఉంటుంది. అయితే, మరింత రుచి, పోషకాల కోసం, డ్రింక్‌లో కొన్ని తాజా పండ్లు, డ్రై నట్స్ కలుపుకోవచ్చు. 1/4 కప్పు దానిమ్మపండు గింజలు, 1/2 కప్పు కర్బూజ పండు ముక్కలు, 1/4 కప్పు గ్రేప్స్ ముక్కలు తీసుకోవచ్చు. అరటిపండు, ఆపిల్, పుచ్చకాయ వంటి ఇతర పండ్లను కూడా చేర్చవచ్చు. వీటితో పాటు, ఒక టేబుల్ స్పూన్ సన్నగా కట్ చేసిన కాజు ముక్కలు, ఒక టేబుల్ స్పూన్ పాంప్కిన్ సీడ్స్, నల్ల ద్రాక్షలను కూడా కలుపుకోవాలి. ఈ పదార్థాలన్నింటినీ పాల మిశ్రమంలో వేసి బాగా కలిపితే, టేస్టీగా, కలర్‌ఫుల్‌గా, ఆరోగ్యకరమైన ఫ్రూట్ డ్రింక్ సిద్ధంగా ఉంటుంది. వేసవిలో తప్పకుండా ప్రయత్నించవలసిన ఈ పానీయం శరీరాన్ని చల్లబరచడమే కాకుండా, పోషకాలను కూడా అందిస్తుంది. శ్రావణిస్ కిచెన్ నుంచి ఈ రెసిపీని ప్రయత్నించి, వేసవి తాపాన్ని తగ్గించుకోండి.

# గోళ్లు కొరికే అలవాటు ఉందా..!



చాలా మందికి గోళ్లు కొరికే అలవాటు ఉండడం మనం చూస్తుంటాం. ఇది కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు.. మీ మెదడులో దాగి ఉన్న ఒత్తిడికి, ఆందోళనకు ఇదొక సంకేతం. వైద్యులు దీన్ని అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్‌లో ఒక భాగంగా చెబుతున్నారు. కానీ ఈ అలవాటు వల్ల కలిగే ఇన్ఫెక్షన్లు గ్యాంగ్రీన్ లాంటి భయంకరమైన వ్యాధులకు దారితీస్తాయి. ఖాళీగా ఉన్నప్పుడో, ఒత్తిడిలో ఉన్నప్పుడో తెలియకుండానే వేళ్లను నోట్లో పెట్టుకుని గోళ్లు కొరుకుతున్నారా? అయితే మీరు ప్రమాదంలో ఉన్నట్లే.. మనకు ఇది కేవలం ఒక చెడు అలవాటులా అనిపించవచ్చు. కానీ వైద్య పరిభాషలో దీనిని డెర్మటోఫాజియా అని పిలుస్తారు. ఈ చిన్న అలవాటు చివరికి మీ వేలిని తొలగించే స్థాయికి తీసుకువెళ్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. గోళు లేదా వేళ్ల చుట్టూ ఉన్న చర్మాన్ని కొరకడం అనేది ఒక రకమైన అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ అని వైద్యులు వర్గీకరిస్తున్నారు. తీవ్రమైన ఆందోళన లేదా ఒత్తిడికి గురైనప్పుడు మెదడును శాంతపరచుకోవడానికి చేసే ఈ ప్రయత్నం కాలక్రమేణా ఒక వ్యసనంగా మారుతుంది. దీనినే శరీరంపై దృష్టి సారించే పునరావృత ప్రవర్తన అని కూడా పిలుస్తారు.ఈ అలవాటు వల్ల కలిగే నష్టాలు ఊహకందని విధంగా ఉంటాయి. నెయిల్ బెడ్ నాశనం: నిరంతరం కొరకడం వల్ల గోరు పెరగడానికి సహాయపడే నెయిల్ బెడ్ దెబ్బతింటుంది. దీనివల్ల గోరు సరిగ్గా పెరగకుండా చర్మంలోకి లోతుగా కుంగిపోయి భరించలేని నొప్పిని కలిగిస్తుంది.పరోనిషియా ఇన్ఫెక్షన్: గోళ్ల మూలల్లో ఉండే బ్యాక్టీరియా లాలాజలం ద్వారా రక్తంలో కలిసిపోతుంది. దీనివల్ల గోళ్ల చుట్టూ చీము పేరుకుపోయే పరోనిషియా ఇన్ఫెక్షన్ వస్తుంది. గ్యాంగ్రీన్ ముప్పు: ఈ ఇన్ఫెక్షన్ ఎముకలోకి లోతుగా చేరితే, ఎముక కుళ్లిపోయే ప్రమాదం ఉంటుంది. దీనినే గ్యాంగ్రీన్ అంటారు. పరిస్థితి విషమిస్తే ఇన్ఫెక్షన్ శరీరమంతా పాకకుండా ఉండటానికి ప్రభావితమైన వేలిని శస్త్రచికిత్స ద్వారా తొలగించాల్సి వస్తుంది.మీరు లేదా మీ పిల్లలు ఈ సమస్యతో బాధపడుతుంటే ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోండి.. గోళ్లను కత్తిరించుకోండి: గోళ్లను ఎప్పుడూ చాలా పొట్టిగా ఉంచుకోవడం వల్ల వాటిని కొరికే అవకాశం తగ్గుతుంది.చేదు రుచి గల పేస్ట్: గోళ్ల చివర్లకు సురక్షితమైన, చేదుగా ఉండే పేస్ట్‌లను పూయండి. నోట్లో పెట్టుకోగానే ఆ చేదు వల్ల అలవాటు తగ్గుతుంది. మానసిక ప్రశాంతత: ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రతిరోజూ ప్రాణాయామం లేదా వ్యాయామం చేయండి. సమస్య అదుపు తప్పితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా చర్మవ్యాధి నిపుణుడిని లేదా థెరపిస్ట్‌ను సంప్రదించడం ఉత్తమం.

# ఆర్సీబీకి మరో విజయం చెన్నైకి హ్యాట్రిక్ ఓటమి



బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆకట్టుకునే ప్రదర్శన కనబరిచింది. పరుగుల వరద పారిన ఈ హై-స్కోరింగ్ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై 43 పరుగుల తేడాతో ఆర్సీబీ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 3 వికెట్లకు 250 పరుగులు చేయగా... 251 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో చెన్నై విఫలమైంది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న చెన్నై నిర్ణయం బెడిసికొట్టింది. ఆర్సీబీ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్ (46), విరాట్ కోహ్లీ (28) మంచి ఆరంభాన్ని ఇవ్వగా, దేవదత్ పడిక్కల్ (50) అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. అయితే, అసలు విధ్వంసం ఆఖరి ఓవర్లలో చోటుచేసుకుంది. కెప్టెన్ రజత్ పటీదార్ (19 బంతుల్లో 48 నాటౌట్), టిమ్ డేవిడ్ (25 బంతుల్లో 70) ఆకాశమే హద్దుగా చెలరేగారు. వీరిద్దరూ కలిసి కేవలం 35 బంతుల్లోనే 99 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. దీంతో ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 250 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారీ లక్ష్య ఛేదనలో చెన్నై సూపర్ కింగ్స్ గట్టిగానే పోరాడింది. సర్ఫరాజ్ ఖాన్ (25 బంతుల్లో 50) అర్ధశతకంతో రాణించగా, ప్రశాంత్ వీర్ (43), జేమీ ఓవర్టన్ (37) మెరుపులు మెరిపించారు. అయితే, ఆరంభంలోనే రుతురాజ్ గైక్వాడ్, సంజూ శాంసన్ వికెట్లను త్వరగా కోల్పోవడం జట్టుపై ఒత్తిడి పెంచింది. బ్యాటర్లు పోరాడినా, లక్ష్యం మరీ పెద్దది కావడంతో చెన్నై 19.4 ఓవర్లలో 207 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్ ద్వారా ఆర్సీబీ పేసర్ భువనేశ్వర్ కుమార్ అరుదైన చరిత్ర సృష్టించాడు. మూడు కీలక వికెట్లు పడగొట్టిన భువీ, ఐపీఎల్ చరిత్రలో 200 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. ఈ ఘనత సాధించిన తొలి ఫాస్ట్ బౌలర్‌గా నిలిచి సరికొత్త రికార్డు నెలకొల్పాడు. అతడితో పాటు అభినందన్ సింగ్, కృనాల్ పాండ్యా రెండేసి వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు.

**భువనేశ్వర్ స్పెషల్**

భువనేశ్వర్ కుమార్ ఐపీఎల్‌లో 200 వికెట్లు పడగొట్టిన మొట్టమొదటి ఫాస్ట్ బౌలర్‌గా, ఓవరాల్‌గా రెండో బౌలర్‌గా అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. బెంగళూరు వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై బ్యాటర్ అయుష్ మహ్రేను ఔట్ చేయడం ద్వారా భువనేశ్వర్ ఈ ఫీట్ సాధించాడు. ఇంతకుముందు లెగ్ స్పిన్నర్ యజువేంద్ర చాహల్ (224 వికెట్లు) మాత్రమే ఈ మైలురాయిని అందుకున్నాడు. 2011లో పుణే వారియర్స్ ద్వారా ఐపీఎల్‌లోకి అడుగుపెట్టిన భువనేశ్వర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) జట్టుకు సుదీర్ఘ కాలం ప్రాతినిధ్యం వహించాడు. 2016, 2017 సీజన్లలో వరుసగా రెండుసార్లు పర్పుల్ క్యాప్ గెలుచుకున్న ఏకైక బౌలర్‌గా చరిత్రకెక్కాడు. ముఖ్యంగా 2016లో ఎస్ఆర్‌హెచ్ టైటిల్ గెలవడంలో భువీ కీలక పాత్ర పోషించాడు. తన కెరీర్‌లో పవర్‌ప్లేలో అత్యధికంగా 81 వికెట్లు తీయడమే కాకుండా, డెత్ ఓవర్లలోనూ 93 వికెట్లతో సత్తా చాటాడు. ప్రస్తుతం 36 ఏళ్ల వయసులోనూ ఆర్‌సీబీ బౌలింగ్ దళానికి కీలకంగా మారిన భువనేశ్వర్, తన స్వింగ్ బౌలింగ్‌తో ఇప్పటికీ రాణిస్తుండటం విశేషం.

# పంత్.. పంతం పట్టి.. లఖ్‌నవూను గెలిపించిన కెప్టెన్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన హైటెన్షన్ మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన లక్నో సా=ఎని కేవలం 156 పరుగులకే కట్టడి చేసింది. హైదరాబాద్ బ్యాటర్లలో హెన్రిచ్ క్లాసెన్ (62), నితీశ్ కుమార్ రెడ్డి (56) అద్భుతమైన హాఫ్ సెంచరీలు చేయడంతో ఆరెంజ్ ఆర్మీ జట్టు ఆ మాత్రం స్కోర్ చేయగలిగింది. దీంతో 157 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన లక్నోకి మంచి శుభారంభం దక్కింది.
ఓపెనర్లు ఐడెన్ మార్ క్రమ్, మిచెల్ మార్ష్ మధ్య 37 పరుగుల భాగస్వామ్యానికి ఎలీషా మలింగ బౌలింగ్ లో మార్ష్ (14) ఔట్ అయ్యాడు. అనంతరం బ్యాటింగ్ కి వచ్చిన కెప్టెన్ రిషభ్ పంత్ ( 50 బంతుల్లో 9 ఫోర్లతో 68 పరుగులు) సూపర్బ్ అర్థ శకతంతో జట్టుకి విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాడు. హాఫ్ సెంచరీ వైపు దూసుకెళ్తున్న మార్క్రమ్ (27 బంతుల్లో 6 ఫోర్లు 2 సిక్సులతో 45 పరుగులు)ని 77 పరుగుల వద్ద శివాంగ్ కుమార్ పెవిలియన్ కి పంపించాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ఆయూష్ బదోని పెద్దగా ప్రభావం చూపించలేదు.. కేవలం 12 రన్స్ చేసి హర్ష్ దూబే బౌలింగ్ లో స్టంప్ ఔట్ అయ్యాడు. ఇక బ్యాటింగ్ కి వచ్చిన విధ్వంసకర ప్లేయర్ నికోలస్ పూరన్ మరోసారి తీవ్రంగా నిరాశ పరిచాడు. కేవలం 1 పరుగు చేసి రనౌట్ అయ్యాడు. దీంతో 105 పరుగులకే కీలకమైన 4 వికెట్లని కోల్పోయి కష్టాల్లో ఉన్న జట్టుని ఆదుకునే క్రమంలో అబ్దుల్ సమద్ (16)ని హర్ష్ దూబే అవుట్ చేసేశాడు. ఇక 6 బంతుల్లో 9 పరుగులు అవసరమైన సమయంలో చివరి ఓవర్ వేసిన ఉనద్కత్ బౌలింగ్ లో మూడు ఫోర్లు కొట్టి లక్నో సూపర్ జెయింట్స్ కి విజయాన్ని అందించాడు కెప్టెన్ పంత్.

# రాఖీ భాయ్ అంతటివాడికే దడ పుట్టించే రావణాసురులు!



కేజీఎఫ్, కేజీఎఫ్ 2 చిత్రాలతో రాకింగ్ స్టార్ యష్ రాఖీ భాయ్ గా మారారు. అతడి రగ్డ్ లుక్, ఇంటెన్స్ పెర్ఫామెన్స్ కి ఫిదా కాని వాడు లేడు. రణబీర్ అంతటి స్టార్ యష్ ని పొగిడేస్తూ, అతడి స్టార్ డమ్ అసాధారణమైనదని రావణుడి పాత్రకు అతడు తప్ప ఇంకెవరూ సరిలేరు అని కితాబిచ్చేసాడు.
అయితే రామాయణంలో రావణాసురుడిగా నటిస్తున్న యష్ కి రియల్ ఛాలెంజ్ ముందుంది. సినిమా హిస్టరీలో దిగ్గజాలైన లెజెండరీ నటులు రావణుడి పాత్రను చించి ఆరేసారు. ఇండియన్ సినిమా మొట్టమొదటి పాన్ ఇండియన్ స్టార్, లెజెండరీ విశ్వ విఖ్యాత నట చక్రవర్తి ఎస్వీఆర్ రావణాసురుడిగా పెర్ఫామ్ చేసిన తీరుకు ప్రపంచమే ఫిదా అయింది. నవరస నటసార్వభౌముడు, అన్నగారు ఎన్టీఆర్ కూడా రావణుడిగా అద్భుత నటనా కౌశలంతో మెరిపించారు. ఇంకా దిగ్గజ నటులు ఎందరో రావణుడి పాత్రలో నటించి మెప్పించారు.సినిమా హిస్టరీలో ఎవరెవరు రావణాసురుడి పాత్రలో నటించారు? వారి అభినయ కౌశలం ప్రావీణ్యత ఎలాంటివి? అన్నది విశ్లేషిస్తే తెలిసిన సంగతులు ఈ కింద ఉన్నాయి...అత్యంత ప్రమాదకరమైన మైన్స్ లో మాఫియాను ఏరి పారేస్తూ.. బంగారం వేట సాగించిన -రాఖీ భాయ్- యష్ ఇప్పుడు వెండితెరపై అత్యంత శక్తివంతమైన రావణాసురుడి పాత్రలోకి పరకాయ ప్రవేశం చేస్తున్నారు. రణబీర్ కపూర్, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న -రామాయణం- చిత్రంలో యష్ రావణుడిగా నటిస్తున్నారు. నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం దీపావళి కానుకగా విడుదల కానుంది. -కేజీఎఫ్- సిరీస్‌తో తన రగ్డ్ లుక్ , ఇంటెన్సివ్ నటనతో గ్లోబల్ స్టార్‌డమ్‌ను సంపాదించుకున్న యష్‌కు రణబీర్ కపూర్ వంటి స్టార్లే ఫిదా అయిపోయారు. రావణుడి పాత్రకు యష్ తప్ప మరెవరూ సెట్ అవ్వరని రణబీర్ కితాబిచ్చినా.. యష్ ముందు ఇప్పుడు ఒక భారీ సవాల్ పొంచి ఉంది.
భారతీయ చలనచిత్ర చరిత్రలో రావణాసురుడి పాత్రను వెండితెరపై చిరస్మరణీయం చేసిన దిగ్గజ నటుల అప్రతిహత నటనా కౌశలం యష్‌ను భయపెడుతోంది. ముఖ్యంగా తెలుగు ప్రేక్షకుల గుండెల్లో -విశ్వ విఖ్యాత నట సార్వభౌమ- ఎన్టీఆర్ .. -నట చక్రవర్తి- ఎస్వీ రంగారావు (ఎస్వీఆర్) వేసిన ముద్ర చెరగనిది. ఎన్టీఆర్ తన స్వీయ దర్శకత్వంలో వచ్చిన -సీతారామ కళ్యాణం-, -శ్రీరామ పట్టాభిషేకం- వంటి చిత్రాల్లో రావణుడిగా అద్భుత నటనను కనబరిచారు. అటు -సంపూర్ణ రామాయణం-లో ఎస్వీఆర్ తన గంభీరమైన కంఠస్వరం, ఆహార్యంతో రావణుడి పాత్రకు ఒక కొత్త గరిమను తీసుకొచ్చారు.
వీరిద్దరి నటన ఈనాటికీ ఆ పాత్రకు ఒక బెంచ్ మార్క్‌గా నిలిచిపోయింది. తెలుగులో మరో వెర్సటైల్ నటుడు నవరస నట సార్వభౌమ కైకాల సత్యనారాయణ కూడా రావణుడిగా తనదైన ముద్ర వేశారు. 1977లో వచ్చిన -సీతారామ వనవాసం-చిత్రంలో ఆయన పోషించిన రావణ పాత్ర ఆ కాలంలో విమర్శకుల ప్రశంసలు అందుకుంది.
దక్షిణాది సినిమాల్లో రావణుడి పాత్రను విభిన్న కోణాల్లో ఆవిష్కరించిన ఇతర నటుల ప్రభావం కూడా యష్‌పై ఉంటుందనడంలో సందేహం లేదు. కన్నడ కంఠీరవ డాక్టర్ రాజ్ కుమార్ -భూకైలాస- చిత్రంలో రావణుడిగా భక్తిని, గర్వాన్ని అద్భుతంగా పలికించారు. అలాగే మలయాళంలో కొట్టారక్కర శ్రీధరన్ నాయర్ -శ్రీరామ పట్టాభిషేకం-లో, తమిళంలో ఆర్.ఎస్. మనోహర్ -అగస్త్యర్- చిత్రంలో రావణుడిని అత్యంత గౌరవప్రదమైన రీతిలో చూపించారు. వీరి నటన రావణుడిని కేవలం ఒక విలన్‌గా కాకుండా.. ఒక పండితుడిగా.. బలమైన రాజుగా ఆవిష్కరించింది.ఆరుగురు దిగ్గజాలు ఎస్వీఆర్, ఎన్టీఆర్, డా. రాజ్ కుమార్, కైకాల, మనోహర్, శ్రీధరన్ నాయర్ రావణాసురుడి పాత్రకు ప్రాణం పోసి.. ప్రేక్షకుల మనసుల్లో ఆ పాత్ర రూపురేఖలను సుస్థిరం చేసేశారు. ఇప్పుడు యష్ వారి సరసన నిలబడాలంటే కేవలం స్టైల్ సరిపోదు.. ఆ స్థాయిలో అభినయ కౌశలం చూపాల్సి ఉంటుంది.
ప్రస్తుతం రామాయణం పార్ట్-1కు సంబంధించి విడుదలైన గ్లింప్స్‌పై మిశ్రమ స్పందన వ్యక్తమవుతున్న తరుణంలో, యష్ పాత్రను కేర్ ఫుల్ గా రివీల్ చేయాల్సి ఉంది. గతంలోని లెజెండరీ నటులు నెలకొల్పిన ప్రమాణాలు ఆకాశమంత ఎత్తులో ఉన్నాయి. తన మేనరిజమ్స్, పవర్ ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో యష్ ఈ ఆరుగురు రావణాసురుల సవాల్‌ను ఎలా స్వీకరిస్తారో చూడాలి.
ఇటీవల ఆదిపురుష్ లో సైఫ్ ఖాన్ కూడా ఆదిపురుష్ గా నటించాడు. కానీ ఆ సినిమాలోని పాత్రల లోపాలను ప్రజలు గుర్తించి తూర్పారబట్టారు. అయితే అందుకు భిన్నంగా భారతీయ సినిమా చరిత్రలో ఒక కొత్త రావణుడిని యష్ ఆవిష్కరిస్తాడా లేదా అన్నది ఇప్పుడు సినీ అభిమానులందరిలో ఉత్కంఠ రేపుతోంది.

## మృణాల్ ఠాకూర్ సొగసైన బ్లాక్ చీర లుక్‌లో స్టన్స్



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com